కాలచక్రం గిర్రున తిరిగింది. 12 మాసాలు వేగంగా గడిచిపోయాయి. 2024.. కొన్ని అద్భుతాలు అందించింది. మరికొన్ని విషాదాలను మిగిల్చింది. ఇంకొన్ని గుణపాఠాలను నేర్పింది. ఎన్నో విజయాలను దరిచేర్చింది. వీటిలో కొన్ని అయినా ప్రతి ఒక్కరూ చవిచూసి ఉంటారు. వాటిలో గతకాలపు గుణపాఠాలను సోపానాలుగా మలుచుకుంటూ.. విజయాలను స్ఫూర్తిగా తీసుకుంటూ.. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుంటూ.. కొత్త ఏడాది 2025కు అఖండ స్వాగతం పలుకుదాం. ఈ ఏడాది ప్రతి ఒక్కరికీ ఆనందమయ జీవితాన్ని అందించాలని ఆశిద్దాం!

- ఒంగోలు కల్చరల్, ఆంధ్రజ్యోతి

కొత్తకొత్తగా..


ఒంగోలులో అర్ధరాత్రి ఆనందోత్సవాల్లో యువత

వేటు పడింది

- 27 మంది ఉపాధి పథకం సిబ్బందిపై చర్యలు
- పనులలో అక్రమాల నేపథ్యంలో సస్పెండ్ చేసిన కలెక్టర్
- అవన్నీ వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగినవే
- సామాజిక తనిఖీలలో గుర్తించడంతో చర్యలు



వివరాలు లోపలి పేజీల్లో..


పింఛన్ పంపిణీ చేస్తున్న మంత్రి స్వామి

తెల్లవారుజాము నుంచే పంపిణీ

- ఒకరోజు ముందుగానే పింఛన్లు
- సుంకిరెడ్డిపాలెంలో పాల్గొన్న మంత్రి స్వామి
- పలుచోట్ల ఎమ్మెల్యేలు, టీడీపీ నేతల భాగస్వామ్యం

ఒంగోలు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో జనవరి సామాజిక పింఛన్ల పంపిణీ ఒక రోజు ముందే చకచకా సాగింది. నూతన సంవత్సరం నేపథ్యంలో ముందే ఇవ్వాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారు. దీంతో మంగళవారం జిల్లావ్యాప్తంగా పంపిణీ చేపట్టారు. పలుచోట్ల తెల్లవారుజాము నుంచే లబ్ధి అందజేత ప్రారంభమైంది. చలి వాతావరణం ఉన్నా లెక్క చేయకుండా సచివాలయాల సిబ్బంది, వారికి అండగా ఎక్కడికక్కడ టీడీపీ శ్రేణులు పంపిణీలో పాల్గొన్నారు. జిల్లాలో 2,85,438 మంది లబ్ధిదారులకు సుమారు రూ.122.78 కోట్ల మేర లబ్ధిని పంపిణీ చేయాల్సి ఉండగా సాయంత్రం ఐదు గంటలకు 93.06శాతంతో 2,65,635 మందికి దాదాపు రూ.113.90 కోట్ల మేర లబ్ధిని అందజేశారు. ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లాకు చెందిన సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న కొండపి నియోజకవర్గంలోని పొన్నలూరు మండలం సుంకిరెడ్డిపాలెంలో పింఛన్‌లు పంపిణీ చేశారు.

పేదల అభ్యున్నతే ధ్యేయం

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పింఛన్‌లు పెంచి ఇస్తున్నాం

భర్త చనిపోతే మరుసటి నెలలోనే భార్యకు మంజూరు

మంత్రి డాక్టర్ స్వామి

సుంకిరెడ్డిపాలెంలో పింఛన్‌ల పంపిణీ

పొన్నలూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : పేదల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. అందుకోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పింఛన్‌లు పెంచి ఇస్తున్నామన్నారు. మండలంలోని సుంకిరెడ్డిపాలెంలో మంగళవారం ఏర్పాటు చేసిన పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి సీఎం చంద్రబాబునాయుడు వృద్ధాప్య, వితంతు పింఛన్‌ను నాలుగు వేల రూపాయలకు పెంచారన్నారు. 1వ తేదీ ఆదివారం, పండుగలు వస్తే ముందుగా 31వ తేదీనే పింఛన్ డబ్బులు అందజేస్తున్నామన్నారు. లబ్ధిదారులు అందుబాటులో లేకపోయినా, ఇతర కారణాలతో రెండు నెలలు పింఛన్ అందుకోలేకపోయినా మూడో నెలలో మొత్తం డబ్బులు తీసుకునే వెసులుబాటును కల్పించామన్నారు. లబ్ధిదారుడైన భర్త చనిపోతే భార్యకు పింఛన్ డబ్బులు రావాలంటే గతంలో ఆరు నెలలు ఆగాల్సి వచ్చేదని, ఇప్పుడు మరుసటి నెలలోనే వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. గ్రామంలో ఆగిపోయిన అంగన్‌వాడీ భవనాన్ని పూర్తి చేస్తామని, అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రజలకు స్వామి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారి లక్ష్మానాయక్, డీఆర్‌డీఏ పీడీ రవికుమార్, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి వరలక్ష్మి, ఎంపీడీవో నాగేశ్వరరావు, తహసీల్దార్ పుల్లారావు, టీడీపీ నాయకులు మండవ ప్రసాద్, అనుమోలు సుధాకర్, కర్ణా కోటిరెడ్డి, మురళి, పల్లపోతు రమేష్ కొండ్రగుంట శ్రీనివాసరావు పాల్గొన్నారు

సోలార్ విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మంత్రి స్వామి



మాట్లాడుతున్న మారిటైం బోర్డు ఛైర్మన్ సత్య

టంగుటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : సోలార్ విద్యుత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి కోరారు. దీని వలన అనేక ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామాన్ని సోలార్ పథకానికి ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా మంగళవారం గ్రామస్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి స్వామి ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యతో కలిసి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సోలార్ పథకం లబ్ధిదారుల్లో ఎస్సీలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సబ్సిడీ ఇస్తుందన్నారు. ఇతర సామాజిక వర్గాలకు కూడా సోలార్ యూనిట్ బిగించేందుకు అయ్యే ఖర్చులో సగం సబ్సిడీ కింద చెల్లిస్తుందన్నారు. దామచర్ల సత్య మాట్లాడుతూ సోలార్ యూనిట్ ఉంటే కరెంటు సమస్య లేనట్లేనన్నారు. బిల్లు కూడా చాలా తక్కువ వస్తుందన్నారు. గ్రామస్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఎస్ఈ కట్టా వెంకటేశ్వరరావు, ఈఈ హరిబాబు పాల్గొన్నారు.

ఎస్సీ కులగణనలో మాదిగలకు అన్యాయం

● జేసీకి ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి



జేసీ గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నిర్వహిస్తున్న ఎస్సీ కులగణలో మాదిగలకు అన్యాయం జరుగుతోందని, దీనిపై అధికారులు దృష్టి సారించి న్యాయం చేయాలని మాదిగ రిజర్వేషన్‌పోరాట సమితి నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం ఒంగోలులో జేసీ గోపాలకృష్ణను కలిసిన సమితి నగర అధ్యక్షుడు గుంటూరు ప్రభుదాస్, నియోజకవర్గ ఇన్‌చార్జి తిరువీధిబాబు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంగోలు నగరంలో సచివాలయాల్లో కులగణన సర్వే జరుగుతుండగా, మాదిగలు అత్యధికంగా ఉన్నప్పటికీ క్రిస్టియన్ పేరుతో బీసీసీలుగా నమోదు చేస్తున్నారని చెప్పారు. సెక్రటరీలు ఎలాంటి సర్వే చేయకుండానే తమ వద్ద ఉన్న పేర్లు, ఇంటి పేర్లు, ఆధారంగా వారు క్రిస్టియన్‌గా నమోదు చేస్తున్నారని తెలిపారు. అలాగే కొన్ని సచివాలయాల్లో మాదిగలను సైతం మాలలుగా నమోదు చేయడం ద్వారా మాదిగల సంఖ్య తక్కువగా కనిపిస్తుందని తెలిపారు. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి ఎస్సీ కులగణన పారదర్శకంగా జరిగేలా చూడాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే చేయడం ద్వారా వాస్తవ కులగణన జరుగుతుందని విన్నవించారు. దీనిపై స్పందించిన జేసీ గోపాలకృష్ణ మాట్లాడుతూ తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సర్వేలో లోపాలు లేకుండా తగినవిధంగా సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

కలెక్టర్.. నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజలకు కలెక్టర్ తమీమ్ అన్సారియా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందుండే విధంగా నూతన సంవత్సరంలో పనిచేద్దామని ఆమె పిలుపునిచ్చారు.

ప్రజలకు మంత్రి స్వామి, సత్య శుభాకాంక్షలు

కొండపి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యన్నారాయణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మంత్రి స్వామి బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు తూర్పునాయుడుపాలెంలోని స్వగృహంలో, దామచర్ల సత్య ఐవోసీ వద్ద ఉన్న తన క్యాంపు కార్యాలయం వద్ద ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆయా కార్యాలయాల ప్రతినిధులు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.

విషమంగానే పాప పరిస్థితి

● తండ్రిపై కేసు నమోదు చేసిన పోలీసులు

ఒంగోలు నగరం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): నెలలు కూడా నిండని కన్న కూతురినే కడతేర్చేందుకు యాసిడ్ తాగించిన తండ్రి భాస్కరరావుపై ఒంగోలు తాలూకా పోలీసులు హత్యాయత్నం కేసును నమోదు చేశారు. గుంటూరులో భాస్కరరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒంగోలు మండలంలో కరవది-గుండాయపాలెం రొయ్యల చెరువుల వద్ద కూలీ పనిచేసుకునేందుకు తమ బిడ్డలతో సహ పది రోజుల క్రితం భాస్కరరావు, లక్ష్మి దంపతులు ఇక్కడకు వచ్చారు. వీరికి నలుగురు సంతానం కాగా వీరిలో చివరి సంతానం వైష్ణవి. తొమ్మిది నెలల వయసు కూడా నిండని వైష్ణవి తనకు పుట్టలేదంటూ ఇరుగుపొరుగున ఉండే వారు అంటున్నారంటూ గొడవ పడుతున్నారు. వైష్ణవి పుట్టినప్పటి నుంచి తండ్రి భాస్కరరావు ఆ పాపపై కంటగింపుగానే ఉంటున్నాడు. చెరువుల వద్ద కూలీ పనుల కోసం ఇక్కడకు వచ్చిన భాస్కరరావు అదును చూసి సోమవారం ఉదయం పాప నోట్లో యాసిడ్ పోసి తాగించాడు. దీంతో పాప అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. దీంతో పాపను మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఐసీయులోఓ ఉంచి చికిత్స అందిస్తున్నారు. అయితే చిన్నారి పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు చెబుతున్నారు. కాగా భాస్కరరావుపై హత్యాయత్నం కేసు నమోదు చేసి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఘనంగా విద్య, వైజ్ఞానిక ప్రదర్శన

జరుగుమల్లి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఏడు పాఠశాలల విద్యార్థులకు మంగళవారం జరుగుమల్లిలో విద్య, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. 24 మంది విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. గ్రూపు, వ్యక్తిగత, ఉపాధ్యాయ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను ఎంపిక చేసి విద్యార్థులకు ఎంఈవో బత్తుల నాగేంద్రవదన్ బహుమతులు అందజేశారు.



కానిస్టేబుల్ టెస్టులో 176 మంది ఎంపిక

ఒంగోలు(క్రైం), డిసెంబరు31 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో గల పెరేడ్ మైదానం కానిస్టేబుళ్ల ఎంపిక ప్రక్రియ మంగళవారం కూడా కొనసాగింది. మొత్తం 600మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 249 మంది వచ్చారు. వారిలో 176 మంది అర్హత సాధించినట్లు ఎస్పీ ఏఆర్.దామోదర్ తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా కానిస్టేబుళ్ల ఎంపికలు పకడ్బందీగా చేస్తున్నట్లు ఆయన చెప్పారు.



కూటమి ప్రభుత్వంలోనే పేదలకు భరోసా

ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలోనే పేదలకు భరోసా లభిస్తుందని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం స్థానిక గోపాలనగరంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దామచర్ల పలువురు లబ్ధిదారులకు పింఛను నగదు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోనే పేదలు సంతోషంగా ఉంటారని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి నెలా రూ.4వేలు పెన్షన్ ఇస్తున్నారని చెప్పారు. దివ్యాంగులు, ఇతరులకు అందించే పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్ళు పట్టిందని విమర్శించారు. సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లు పెంచారని గుర్తు చేశారు.

సందడిగా స్వీట్‌షాపులు

అద్దంకి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో అద్దంకి పట్టణంలో పలు దుకాణాల వద్ద సందడి వాతావరణం కన్పించింది. వారం రోజులుగా వస్త్ర దుకాణాలు రద్దీగా ఉండగా, మంగళవా రం నుంచి అద్దంకి పట్టణంలోని స్వీట్ షాపులు, బేకరీలు, పూల దుకాణాలు సందడిగా మారాయి. ప్రధానంగా స్వీట్ షాపులలో నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో పెట్టుకొని పలు కొత్తరకాల స్వీట్‌లను సిద్ధం చేశారు. అద్దంకి పట్టణంలోని పోతురాజు గండి వద్ద ఉన్న నవయుగ స్వీట్స్, ఆర్టీసీ బస్టాండ్ ఎదురు ఉన్న వేంకటరమణ స్వీట్స్‌లతో పాటు పలు స్వీట్ దుకాణాల వద్ద మంగళవారం సాయంత్రం నుంచి కొనుగోలుదారులతో కిక్కిరిసి పోయాయి. న్యూ ఇయర్ కేక్‌లు కూడా పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు.

ఎస్సీ వర్గీకరణపై అభ్యంతరాల స్వీకరణ గడువు పెంపు

● కలెక్టర్ తమీమ్ అన్సారియా



ఒంగోలు నగరం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎస్సీల జనాభా, వారి వివరాలపై సోషల్ ఆడిట్‌ను జనవరి 7వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించిందని కలెక్టర్ తమీమ్ అన్సారియా మంగళవారం తెలిపారు. జిల్లాలోని ఎస్సీ వర్గానికి చెందిన వారు జనవరి 7వ తేదీలోగా తమ అభ్యంతరాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో సమర్పించాలని కోరారు. డిసెంబరు 31వ తేదీతో ముగిసిన గడువును ప్రభుత్వం పొడిగించిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను జనవరి 11వ తేదీ వరకు క్షేత్ర స్థాయిలో పరిశీలన జరుగుతుందని, 17న కులగణన తుదిజాబితాలను ఆయా గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తారని కలెక్టర్ వెల్లడించారు.

కౌన్సిల్‌పై కమిషనర్ పెత్తనం ఏమిటి..?

- పంతాలతో అభివృద్ధి అజెండాను రద్దు చేసిన వైసీపీ కౌన్సిలర్లు
- కమిషనర్ తీరుపై ఆగ్రహం
- సమావేశాన్ని బహిష్కరించిన పాలకవర్గం
- గతాన్ని మరిచి గగ్గోలు పెట్టిన వైనం



కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించి వెళ్తున్న చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, కౌన్సిలర్లు

చీమకుర్తి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : మనల్ని నమ్మి ఓట్లు వేసినవారు ఏమైపోతే మాకేంటి.. మా పంతాలు, పట్టింపులే ముఖ్యం. పట్టణ అభివృద్ధి అసలేం పట్టదు. మేము నియమించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు జోలికిపోకూడదు, మేం చేసిన పనులకు బిల్లులు చెల్లించాలి. నాడు అధికారంలోకి రాగానే టీడీపీ వారి నుంచి లాక్కున్న వాటర్‌ప్లాంట్లపై మాకే పెత్తనం ఉండాలి. కమిషనర్ ఇష్టారీతిగా వ్యవహరిస్తే కుదరదు. మా అభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే ఏమి పనులు సాగనివ్వం" అన్న రీతిలో చీమకుర్తి మున్సిపాల్టీలో పాలకవర్గంగా ఉన్న వైసీపీ కౌన్సిలర్లు మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో వ్యవహరించన తీరు ఇదీ. మంగళవారం చీమకుర్తిలో చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి అధ్యక్షతన రెండునెలల తర్వాత జరిగిన సమావేశం ఆద్యంతం పోలీస్ పహరాలో నాటకీయ పరిణామల మధ్య ఉత్కంఠగా సాగింది. తొలుత అజెండాలో రూపొందిన 22 అంశాలను చదవటానికి మున్సిపల్ ఉద్యోగి ఉపక్రమించగానే ఒకటో వార్డు కౌన్సిలర్ తప్పెట బాబురావు లేచి అజెండాలో అంశాలు తర్వాత జీరో అవర్ పెట్టండి..చర్చించాల్సిన అంశాలున్నాయి అని చెప్పటంతో చైర్‌పర్సన్ అనుమతించారు. ఆ తదుపరి పాలకపక్ష వైసీపీ కౌన్సిలర్లు బాబురావు, పాటిబండ్ల గంగయ్య, సోమా శేషాద్రి, భీమన వెంకట్రావు, గంగిరెడ్డి ఇందిర, కోఆప్షన్ సభ్యుడు యజ్ఞానిలు వరుసగా కమిషనర్ వై.రామకృష్ణయ్యపై విరుచుకుపడ్డారు. పాలకవర్గాన్ని సంప్రదించకుండా టీడీపీ నాయకుడు చెప్పినట్లు వ్యవహరించటం ఏమిటని, కౌన్సిల్ పై మీ పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. ముగ్గురు ఉద్యోగులను తొలగించటం, వాటర్‌ప్లాంటుల నిర్వహణలో వైసీపీ నాయకులను తొలగించి టీడీపీ వారికి అప్పచెప్పటం, తాము చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవటం, తమకు కనీసం గౌరవం ఇవ్వటం లేదని, తీరు మార్చుకోపోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కీలకమైన సమావేశానికి అధికారులందరూ ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. షాపులనుంచి వసూలు చేసిన రుసుంను ఏం చేస్తున్నారని నిలదీశారు. కౌన్సిల్‌ని సంప్రదించకుండా తయారు చేసిన అజెండాకు తాము ఆమోదం తెలిపే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. తాము చెప్పినట్లు వింటేనే భవిష్యత్‌లో అయినా అజెండాకు ఆమోదం తెలుపుతామని హెచ్చరించారు. చివరగా సమావేశంలో కౌన్సిల్ ఆమెదం కోసం 22 అంశాలతో కూడిన అజెండాను రద్దు చేస్తున్నట్లు చైర్‌పర్సన్ ప్రకటించటం గమనార్హం. తదుపరి సమావేశానికి హాజరైన 17మంది వైసీపీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు సమావేశాన్ని బహిష్కరించి వెళ్లారు. ఇక చేసేదేమి లేక మిగిలిన ఇద్దరు టీడీపీ కౌన్సిలర్లు వెళ్లిపోయారు. దీంతో అజెండాలోని దాదాపు రూ.కోటిన్నర అభివృద్ధి పనులు ప్రశ్నార్థకంగా మారింది.

ప్రెస్‌మీట్‌లో వైసీపీ కౌన్సిలర్ల ఏకరువు..

సమావేశం నుంచి బాయ్‌కాట్ చేసిన కౌన్సిలర్లు చైర్మన్ చాంబర్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. కమిషనర్ ఏకపక్షంగా కౌన్సిల్‌కు సంబంధం లేని టీడీపీ నాయకుడు చెప్పినట్లు నడుచుకుంటూ పాలకవర్గం పట్ల అవమానకరరీతిలో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించటమే కాకుండా, తమపార్టీకి చెందిన వారి నుంచి వాటర్ ప్లాంట్‌లను టీడీపీ వారికి కట్టబెట్టారన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు టీడీపీ వారు నియమించిన 13మంది ఉద్యోగులను తొలగించటం, టీడీపీ వారి నిర్వహణలో ఉన్న వాటర్‌ప్లాంట్‌లను లాక్కొని వైసీపీ వారికి కేటాయించటంపై ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న ఓ విలేఖరి అడిగిన ప్రశ్నకు డొంకతిరుగుడు సమాధానంతో సరిపుచ్చటం విశేషం. గతాన్ని మరిచి గగ్గోలు పెట్టినట్లు వైసీపీ కౌన్సిలర్లు వ్యవహరించటం విచిత్రంగా మారిందని, పట్టణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కాంక్షించాల్సిన కౌన్సిలర్లు పంతాలకు పోవటం విడ్డూరంగా ఉందనే అభిప్రాయం పట్టణవాసుల్లో నెలకొంది.

సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ

- పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్



పింఛను నగదును అందిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

మద్దిపాడు డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం మండలంలో ఘనంగా జరిగింది. దొడ్డవరప్పాడు గ్రామంలో ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పాల్గొని పెన్షన్‌ను స్వయంగా అందజేశారు. అలాగే స్థానిక ఎస్సీకాలనీలో కొద్దిరోజుల కిందట బిళ్లా కోటేశ్వరరావు మృతి చెందడంతో ఆయన భార్య వెంకాయమ్మకు వింతంతు పెన్షన్‌ను మాజీ సర్పంచ్ గోరంట్ల చిరంజీవి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్‌కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పెన్షన్ పొందాలంటే నెలల తరబడి వేచి చూడాలని, ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న కొన్ని రోజులకే మంజూరు అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి.జ్యోతి, తహసీల్దార్ ఎం.సృజన్‌కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, ఉపసర్పంచ్ ముళ్లూరి మురళి, ప్రధానకార్యదర్శి ముత్తనపల్లి రామలింగయ్య, గ్రామ అధ్యక్షుడు పాటిబండ్ల అజయ్‌బాబు, చుండూరి రఘురాం, సుద్దపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పుగుండూరులో..



పింఛను అందిస్తున్న డీఎల్‌డీవో పద్మావతి

నాగులుప్పలపాడు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ మండలంలో మంగళవారం కోలాహలంగా సాగింది. ఉప్పుగుండూరులో డీఎల్‌డీవో వై.మహాలక్ష్మి పలుగ్రామాల్లో లబ్ధిదారులకు పింఛను అందజేశారు.

క్విస్ ఫార్మసీ అధ్యాపకుల పరిశోధనకు పేటెంట్

ఒంగోలు విద్య, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని క్విస్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ అధ్యాపక బృందం చేసిన ఒక పరిశోధనకు పేటెంట్ జారీ అయింది. కెమిస్ట్రీ విభాగంలో ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కిశోర్‌బాబు, డాక్టర్ స్వాతి, ఆర్‌వీఎస్.మౌనిక చేసిన ఎఫెక్టివ్ సింథసిస్ అండ్‌యాంటి ఇన్‌ఫ్లమెటరీ ఏజెంట్స్ ఆఫ్ ఫైరెజోలైల్ ఇండోలిన్ 3 ఒన్స్ డెరివేటివ్స్‌కు పేటెంట్ జారీ అయ్యింది. నొప్పి, వాపు, జ్వరం తగ్గించేందుకు ఈ కొత్త ఆవిష్కరణ ఉపయోగపడుతుందని అధ్యాపక బృందం తెలిపింది. పరిశోధనలు చేసే విధంగా ప్రోత్సహిస్తున్న కాలేజీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందాన్ని కళాశాల ప్రెసిడెంట్ సూర్యకళ్యాణ్‌చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రి అభినందించారు.

300మంది విద్యార్థులకు కంటి పరీక్షలు



పరీక్షలు చేస్తున్న వైద్య బృందం

ఒంగోలు(కల్చరల్), డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు కలాం ప్రకాశం ఆధ్వర్యంలో మోడరన్ ఐ హాస్పటల్, రీసెర్చ్ సెంటర్ సహకారంతో మంగళవారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. స్థానిక రాంనగర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి, డాక్టర్ మారం అర్పణషాఫర్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలను సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలలో కంటికి సంబంధించిన అనేక సమస్యలు వస్తుంటాయని, వాటి పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చిట్టిబాబు, కార్యదర్శి డాక్టర్ మీరావలి, కోశాధికారి దాసరి కరుణాకర్, క్లబ్ గైడింగ్ డాక్టర్ షాకీర్, పూర్వ అధ్యక్షులు డాక్టర్ లంకా ప్రసన్నకుమార్, ఆస్పత్రి మేనేజర్ ఎ.శ్రీనివాసరావు, ఎ.కిరణ్‌కుమార్, పాఠశాల ఇన్‌చార్జ్ డి.మధు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధనుర్మాస పూజలు

సంతనూతలపాడు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడులోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస పూజలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు జనవరి 15తో ముగుస్తాయని ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు తెలిపారు. అర్చకులు పి.అజయ్‌బాబు ఆధ్వర్యంలో స్వామివార్లను పూలు, తులసి మాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. తీర్థప్రసాదాలను అందజేశారు.

ఉపాధి పనులపై ఎంపీడీవో సమీక్ష

సంతనూతలపాడు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంపై సంతనూతలపాడు మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో డి.సురేష్‌బాబు సమీక్ష నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో మంజూరైన క్యాటిల్‌షెడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, ఇతర ఉపాధి పనులు కూడా వేగవంతం చేయాలని చెప్పారు.

పూర్వ విద్యార్థులకు సత్కారం



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌లో మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులను నారాయణ సీవో అండ్ ఒలంపియాడ్ స్కూలులో మంగళవారం ఘనంగా సత్కరించారు. స్థానిక లాయర్‌పేటలోని ఒలంపియాడ్ స్కూలులో 2021-22లో పదో తరగతి చదువుకొని జేఈఈమెయిన్స్‌లో మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులను ఏజీఎం నర్రావుల పెద్దిరెడ్డి, ప్రిన్సిపాల్ సయ్యద్‌నాగూర్‌వలిలు సత్కరించారు. ఈ సందర్భంగా నాగూర్‌వలి మాట్లాడుతూ తమ పూర్వ విద్యార్థులు ఒంగోలు నుంచి జాతీయస్థాయి ర్యాంకులు సాధించడంతో ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు.

కిశోర బాలికల అభ్యున్నతికి కృషి

- సీడీపీవో ఇవాంజలియన్

మద్దిపాడు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కిశోర బాలికల వికాసానికి ఐసీడీఎస్ ఉద్యోగులు నాంది పలకాలని సీడీపీవో ఇవాంజలియన్ కోరారు. దొడ్డవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం కిషోర్ బాలికల వికాస అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోర్ బాలికలకు ప్రభుత్వం పోషకారం అందజేస్తుందని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. 11 నుంచి 18 సంవత్సరాల డ్రాపౌట్స్ పిల్లలను గుర్తించి వారికి విద్యపట్ల అవగాహన పెంచాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు: కిశోరబాలికల అభ్యున్నతికి ఐసీడీఎస్ ఎంతో కృషిచేస్తోందని సూపర్‌వేజర్ నాగలక్ష్మి తెలిపారు. మంగళవారం సంతనూతలపాడులో జరిగిన కార్యక్రమంలో బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు వెంకట్రావు, సుబ్బారావు, అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్



అర్జీదారునితో మాట్లాడుతున్న తహసీల్దార్

నాగులుప్పలపాడు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.ప్రవీణ్‌కుమార్ కోరారు. కండ్లగుంట గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలు అందించిన దరఖాస్తుదారులను నిర్దీత గడువులోగా పరిష్కారం చూపుతామన్నారు. మొత్తం 19 అర్జీలు అందినట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్వేయరు రత్నాకర్, ఆర్ఐ రమేష్, వీఆర్వో సుబ్బరామయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఉలిచిలో..

ఒంగోలు(రూరల్): ఒంగోలు మండలం ఉలిచి లో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సులో 38 మంది రైతులు అర్జీలు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వాసు, డీటీ శీలం శ్రీనివాసరావు, వీఆర్వో మహేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కాంచన, సర్పంచ్ మంచు మురళి, చుంచు శేషయ్య, వైనరసిహారావు, ఉప్పలపాటి శ్రీనివాసరావు, చప్పిడి రవీంద్రబాబు పాల్గొన్నారు.

ఎనికపాడులో..

సంతనూతలపాడు: ఎనికపాడు గ్రామంలో మంగళవారం జరిగిన రెవిన్యూ సదస్సు 7అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ వి.ఆదిలక్ష్మి తెలిపారు. సర్వేకొలతలు, పట్టాదారు పాసుపుస్తకాలకు అర్జీలు వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పంట మార్పిడి చేసుకోవాలి



మంగమూరులో శనగ పంటను పరిశీలిస్తున్న ఏవో పావని

సంతనూతలపాడు, డిసెంబరు 31:(ఆంధ్రజ్యోతి): మండలంలో సాగుచేసిన శనగపంటకు ఎండు తెగులు ఎక్కువగా ఉందని, ముందు జాగ్రత్తగా జొన్న లేదా పప్పు ధాన్యపు పంటలతో పంట మార్పిడి చేసుకోవాలని ఏవో పావని తెలిపారు. మంగళవారం మండలంలోని పేర్నమిట్ట, మంగమూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పంటమార్పిడి కోసం విత్తన శుద్ధి చేయాలని సూచించారు. రసాయనిక మందులను అధికంగా వినియోగించవద్దని చెప్పారు. కార్యక్రమంలో ఏఈవోలు వెంకట్రావు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

క్విస్ విద్యార్థులకు వైద్యసేవలు



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న విద్యార్థులు

ఒంగోలు విద్య, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, ఒంగోలులోని లక్ష్మి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రిన్సిపాల్ వైవీ.హనుమంతరావు ప్రారంభించారు. టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్, విద్యార్థులకు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అనుశ్రీ, ఎన్ఎస్ఎస్ హెడ్ నవనీతకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు వైద్యపరీక్షలు



వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ ఆనంద్‌మోహన్

మద్దిపాడు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): మద్దిపాడు ఎస్సీ వసతి గృహ విద్యార్థులకు స్థానిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆనంద్‌మోహన్ ఆధ్వర్యంలో సుమారు 40 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత కలిగివుండాలని ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కె.బాలకోటయ్య, దరియా, సురేష్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

సంతనూతలపాడు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగాన్ని గౌరవించని మంత్రులు పదవుల్లో కొనసాగడం తగదని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. గుమ్మళంపాడు గ్రామంలో మంగళవారం అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అంబేడ్కర్‌ను అవమానపరిచిన హోంమంత్రి అమిత్‌షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ఉత్సాహంగా క్యాలెండర్ల ఆవిష్కరణ



కమ్మసేవా సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల



డీవైఎఫ్ఐ క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న డాక్టర్ సీతారామయ్య

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం పురస్కరించుకుని పలు సంఘాల నాయకులు క్యాలెండర్లు, డైరీలను మంగళవారం ఉత్సాహంగా ఆవిష్కరించారు.

కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో..

కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఒంగోలులో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మండవ మురళీకృష్ణ, చిటిపోతు వెంకటేశ్వర్లు, ఆల హనుమంతరావు, గార్లపాటి శ్రీనివాసరావు, దుగ్గినేని వెంకట్రావు, కాట్రగడ్డ రఘుపతిరావు, కంచర్ల వెంకటనారాయణ, గోగినేని శ్రీనివాసరావు, మండవ సుబ్బారావు, వెంకట్ పాల్గొన్నారు.

టీడీపీ నగర కమిటీ..

తెలుగుదేశం పార్టీ ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర కార్యలెండర్‌ను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తన నివాసం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, నంబూరి చంద్ర, కళ్యాణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

డీఎస్ఈఎస్ఏ ఆధ్వర్యంలో

ఒంగోలు విద్య: జిల్లా స్కూలు ఎడ్యుకేషన్ సర్వీసెస్ అసోసియేషన్(డీఎస్ఈఎస్ఏ) ప్రచురించిన క్యాలెండర్‌ను ఒంగోలులో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎ.స్వాములు, అధ్యక్షులు బి.పద్మకుమారి, కె.శివలీల, పి.వెంకటేశ్వర్లు, చైతన్య, ఎస్.పేరయ్య, ఎం.రమణయ్య, ప్రణీత్‌సాయి, జి.పాండురంగారావు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో..

ఒంగోలు కలెక్టరేట్: డీవైఎఫ్ఐ రూపొందించిన క్యాలెండర్‌ను వెంకటరమణ హాస్టల్ అధినేత డాక్టర్ కామేపల్లి సీతారామయ్య ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి కేఎస్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్.సుబ్బారెడ్డి, ఎస్‌కే.హరికృష్ణ, టి.ప్రవీణ్, హేమంత్, వెంకటేష్ పాల్గొన్నారు.

వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో..

ఏపీసీటీఎస్సీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రచురించిన టేబుల్ క్యాలెండర్‌ను స్థానిక వాణిజ్యపన్నులశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ టి.సోమసుందర్‌ప్రసాద్ ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు పైనం మల్లికార్జునరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డీసీటీవోలు సుబ్బారావు, కె.సుధాకర్, ఏసీటీవోలు కొండలరావు, రవికుమార్, నిర్మలాదేవి, సరోజిని, పెద్దామ్మాయి, కిషోర్ తిమోతి, వెంకటరెడ్డి, యూసీ సుబ్బారావు, షరీఫ్, పురుషోత్తం, రవి సుందరరావు, అంజమ్మ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వఉద్యోగుల సంఘం..

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం టేబుల్ క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నపురెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి స్థానిక సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి వరకుమార్, భాను, మసూద్ ఆలీ, రంగారెడ్డి, మోటా శ్రీను, సురేష్‌బాబు, శ్రీకాంత్‌రెడ్డి, రామ్మోహన్‌రావు, గోపీకృష్ణ, శ్రీదేవి, ఏసురత్నం, శ్రీనివాసులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ డైరీ..

ఏపీటీఎఫ్ నూతన డైరీని రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల స్థానిక ఫెడరేషన్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వి.జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసులు, బి.శేషారావు, పి.హనుమంతరావు, కె.తిరుమల, ఎ.లేవి ప్రసాద్, కె.రవి, ఎస్‌కే.ఖాదర్‌బాషా, బి.రఘుబాబు, మౌలాలి, వీరరాఘవులు, ఈమని శ్రీను, డి.మధు, పి.సుబ్బారావు, కె.వెంకట్రావు, నాగేశ్వరరావు, పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఏసీ సోమసుందర్ ప్రసాద్



ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



డీఎస్ఈఎస్ఏ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దామచర్ల

ఘనంగా మండలస్థాయి సైన్స్‌ఫెయిర్



సంతనూతలపాడులో విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలిస్తున్న అధికారులు



కొత్తపట్నంలో సైన్సు ప్రదర్శనను తిలకిస్తున్న అధికారులు

సంతనూతలపాడు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడు జడ్పీహైస్కూల్లో మంగళవారం మండలస్థాయి సైన్స్‌ఫెయిర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఆధారిత ప్రాజెక్టులను వివరించారు. సేవాసంకల్ప్‌ట్రస్టు చారిబుల్ ట్రస్టు ఫౌండర్, ఎన్నారై అయిన పూర్వవిద్యార్థి పాతూరి సంపత్ హాజరై స్కూల్ అవసరమైన ఫండింగ్‌కు సహకరిస్తానని తెలిపారు. ఈ ఫెయిర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు త్వరలో జిల్లాస్థాయిలో జరిగే పోటీలకు హాజరుకానున్నారు. అనంతరం ఉద్యోగ విరమణ చేసిన ఉపాధాయులైన చెంచయ్య, చిన్నాదేవీలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకారెడ్డి, హెచ్ఎం ప్రమోద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తపట్నంలో..

కొత్తపట్నం: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన మండల స్థాయి సైన్సు ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు తయారు చేసి తెచ్చిన మొత్తం 30 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. గ్యాస్‌లీకేజి అలారం, ఆరిపోయిన దుస్తులను వర్షం రాగానే లోనికి తీసుకెళ్లేందుకు ఏర్పాటు చేసిన అలారం వంటివి చూపరులను ఆకర్షించాయి. ఎంఈవో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి అభినందించారు. మండల స్థాయిలో ఎంపికైన మొదటి మూడు ప్రదర్శనలను జిల్లాస్థాయి సైన్సుఫెయిర్‌కు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీదేవి, స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ కొణిజేటి వెంకటశేషారావు తదితరులు పాల్గొన్నారు.

సంతోషాలకు స్వాగతం!

- కొత్త సంవత్సర వేడుకలకు సిద్ధమైన ప్రజలు



ఒంగోలులో కేక్ కట్ చేస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి



కేక్‌లను కొనుగోలు చేస్తున్న ప్రజలు

ఒంగోలు(కల్చరల్), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ప్రజల్లో జోష్ మొదలైంది. మంగళవారం రాత్రి నుంచే అనేకమంది అర్ధరాత్రి కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇక యువత ఒంగోలు నగరంలోని వీధుల్లో బైక్‌లపై సంచరిస్తూ కనిపించిన వారికి హ్యాపీ న్యూ ఇయర్ అంటూ ఉత్సాహంగా సందడి చేశారు. ఇక రెస్టారెంట్లు వివిధ రకాల ఆఫర్లను ప్రకటించి ప్రజలను ఆకర్షిస్తున్నాయి. ఇక కొత్త సంవత్సరం ప్రారంభమవటంతో స్నేహితులకు, బంధువులకు, పరిచయస్తులకు శుభాకాంక్షల సందేశాలను పంపేందుకు చిన్నాపెద్దా తేడాలేకుండా తమ సెల్‌ఫోన్స్‌తో బిజీగా మారారు.

అందుబాటులో రకరకాల కేక్‌లు

నూతన సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని మార్కెట్‌లో వివిధ రకాల ఆకర్షణీయమైన కేక్‌లు మంగళవారం సాయంత్రం నుంచి దర్శనమిచ్చాయి. అనేక బేకరీల ముందు వీటితో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. కేక్‌లు ఆయా సైజులను బట్టి రూ.200 నుంచి రూ.2 వేల వరకు కూడా మార్కెట్‌లో ఉన్నాయి. దీనికితోడు యాపిల్ పండ్లుకు ఎంతో గిరాకీ పెరిగింది. దీంతో వివిధ రాష్ట్రాల నుంచి యాపిల్స్ సైతం దిగుమతి అయ్యాయి.

వస్త్ర దుకాణాలు కిటకిట

నూతన సంవత్సర ఆరంభాన్ని, వెంటనే వచ్చే సంక్రాతి పండుగను దృష్టిలో ఉంచుకుని వస్త్ర వ్యాపారులు ముంబై, చెన్నై, హైదరాబాద్ వంటి ప్రదేశాలనుంచి వివిధ రకాల వస్త్రాలను, రెడీమేడ్ దుస్తులను దిగుమతి చేసుకున్నారు. దీనికి తోడు గత సంవత్సరంలో ఒంగోలు నగరంలో అనేక కార్పొరేట్ షాపింగ్ మాల్స్ ప్రారంభమయ్యాయి. దీంతో నిర్వాహకులు ముఖ్యంగా మహిళలను ఆకర్షించే విధంగా పలు ఆఫర్లను ప్రకటించటంతో ఆయా వస్త్ర దుకాణాలు సైతం కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. ఇక నగరం, చుట్టుపక్కల ఇటీవల కాలంలో అనేక అపార్టుమెంట్లు వెలిశాయి. దీంతో నూతన సంవత్సర వేడుకలతో సందడి వాతావరణం నెలకొంది. జనవరి 1 అనేది తెలుగు పండుగ కాకపోయినా దానిని ప్రజలు వేడుకగా జరుపుకుంటారు. ఆ రోజున దైవదర్శనం చేసుకుంటే మంచిదనే ఉద్దేశ్యంతో బుధవారం దేవాలయాలకు సైతం ప్రజలు పెద్దసంఖ్యలో వస్తారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆయా నిర్వాహకులు భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

ప్రముఖుల శుభాకాంక్షలు

నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలకు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ మంత్రులు శిద్దా రాఘవరావు, బాలినేని శ్రీనివాసరెడ్డి తదితర ప్రముఖులు ప్రజలకు శుభాకాంక్షలు అందజేశారు.

ఎల్లుండి నుంచి

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

● జిల్లాలో 24 కళాశాలల్లో 4,145 మందికి లబ్ధి

ఒంగోలు విద్య, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇప్పటి వరకు పాఠశాల విద్యార్థులకు మాత్రమే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు వర్తింపజేయాలని నిర్ణయించింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో అత్యధిక శాతం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలు, అల్పాదాయ వర్గాలకు చెందిన కుటుంబాల పిల్లలే ఉన్నారు. ఈ వర్గాల పిల్లలు కళాశాలలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 4,145 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. రాష్ట్రంలో 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ పథకం ప్రారంభం అవుతుండగా జిల్లాలో 24 కళాశాలల విద్యార్థులకు మేలు జరగనుంది. ఇంటర్ మొదటి సంవత్సరం 2,145 మంది, ద్వితీయ సంవత్సరం 2,000 వేల మంది చదువుతున్నారు. జిల్లాలో ఇప్పటికే మద్దిపాడు, చీమకుర్తి, టంగుటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో దాతల సహకారంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు.

● ఎయిడెడ్‌కు నో

ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న ప్రభుత్వం ఎయిడెడ్ కళాశాలల విద్యార్థులకు మాత్రం మొండిచెయ్యి చూపింది. ఫలితంగా ఒంగోలులోని ఏబీఎం జూనియర్ కళాశాల, గిద్దలూరులోని ఏఎస్సీ జూనియర్ కళాశాలలో చదువుతున్న 300 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందకుండా పోయింది.

● ఏర్పాట్లు పూర్తి

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలుకు సంబంధించి అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు అందించే కుకింగ్ ఏజెన్సీల ద్వారానే కళాశాలల విద్యార్థులకు భోజనం అందిస్తారన్నారు. జనవరి 1 నుంచి ప్రారంభించాలని విద్యాశాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసినా 3వ తేదీ నుంచి అమలు చేయాలని ఇంటర్ విద్యా డైరెక్టర్ ఆదేశించారని తెలిపారు. మార్చి 1 నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఫిబ్రవరి 28 వరకు మాత్రమే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు పేర్కొన్నారు.

డ్వాక్రా మహిళలకు కొరమేను పెంపకం యూనిట్లు

● వెలుగు పీడీ రవికుమార్



మాట్లాడుతున్న పీడీ రవికుమార్

ఒంగోలు నగరం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): కొరమేను చేపల పెంపకం ద్వారా పొదుపు సంఘాల మహిళలు నికరమైన లాభాలను గడించి ఆర్థిక పరిపుష్టిని సాధించవచ్చని వెలుగు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ తేళ్ళ రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఒంగోలులోని వెలుగు శిక్షణ కేంద్రంలో కొరమేను చేపల పెంపకంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొరమేను చేపల పెంపకం యూనిట్లను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసేందుకు మహిళలు ముందుకు రావాలన్నారు. ఇందుకు తగిన సహకారం అందించేందుకు రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ, ఉదయ్ ఆక్వా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని చెప్పారు. ఏడాదిలో మూడు సార్లు పంటను తీయవచ్చన్నారు. ఈ యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకుల నుంచి పీఎంఎఫ్‌ఎంఈ ద్వారా రుణాలు ఇప్పించనున్నామని పీడీ తెలిపారు. సీడ్, ఫీడ్, యూనిట్ నిర్వహణ, మార్కెటింగ్ వంటి సహకారం ఉదయ్ ఆక్వా సంస్థ అందిస్తుందని వెల్లడించారు. సమావేశంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి.డేవిడ్, ఉదయ్ ఆక్వా మేనేజింగ్ డైరెక్టర్ ఉదయ్, డీపీఎంలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నిరసన

టంగుటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను మాలలు అడ్డుకొని మాదిగల అభివృద్ధికి విఘాతం కలిగిస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకుడు బక్కా తిరుమలరావు మాదిగ అన్నారు. రిజర్వేషన్‌ల వర్గీకరణను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక సచివాలయం-2 వద్ద నిరసన చేపట్టారు. తిరుమలరావు మాట్లాడారు.

వేటు పడింది

- 27 మంది ఉపాధి పథకం సిబ్బందిపై చర్యలు
- అక్రమాల నేపథ్యంలో సస్పెండ్ చేసిన కలెక్టర్
- అవన్నీ వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగినవే
- సామాజిక తనిఖీల్లో గుర్తించడంతో చర్యలు



ఉపాధి స్వాహాకారులపై చర్యలు మొదలయ్యాయి. జిల్లాలో గత వైసీపీ పాలనలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనుల్లో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయి. నాటి వైసీపీ నాయకులు, మండల స్థాయిలో డ్వామా సిబ్బంది పెద్దఎత్తున అవినీతికి పాల్పడి పంచుకుతిన్నారు. ఆ అక్రమాలు పలు మండలాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీల (సోషల్ ఆడిట్)లో బయటపడ్డాయి. దీంతో ఒకేసారి నాలుగు మండలాలకు చెందిన 27 మంది మండల స్థాయి సిబ్బందిపై వేటుపడింది. దోర్నాల, ముండ్లమూరు, సీఎస్‌పురం, పీసీపల్లి మండలాలకు చెందిన ఏపీవో, టీఏలు, ఈసీలు మొత్తాన్ని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ తమీమ్ అన్సారియా తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.

ఒంగోలు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు అక్రమార్కులపై వేటుపడింది. ఉపాధి హామీ పథకం అమలు ప్రారంభం నుంచి అవకతవకలు, అవినీతి వ్యవహారాలు ఉన్నప్పటికీ గత వైసీపీ పాలనలో మాత్రం దోపిడీ అధికమైంది. అంతకుముందు ఏపార్టీ అధికారంలో ఉన్నా ఎంతోకొంత భయభక్తులతో సిబ్బంది ఉండేవారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక ఐదేళ్ల ఇష్టారీతిన ప్రభుత్వ పెద్దలు వ్యవహరించారు. అదే పరిస్థితి కిందిస్థాయిలోనూ నెలకొంది. స్థానిక అధికారులు, సిబ్బందిని లోబర్చుకొని మండల, గ్రామస్థాయి వైసీపీ నేతలు ప్రభుత్వ పథకాలలో అక్రమాలకు పాల్పడి పెద్దఎత్తున దోచుకున్నారు. అందులో ఉపాధి పథకం అగ్రభాగాన నిలిచింది. కూలీల మస్టర్లు నుంచి జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాల పనుల వరకు ఎవరికి దొరికిన విధంగా వారు స్వాహా చేశారు.

దొంగమస్టర్లు.. ఆపై వాటాలు

గ్రామాల్లో ఉండే కూలీలతో ఉపాధి హామీ పనులు చేయించాలి. అయితే స్థానికంగా నివాసం ఉండని వారు, ఇతర ప్రాంతాల్లో చదువుకునే వారు, ఉద్యోగాలు చేస్తున్న వారి పేర్లతో దొంగ మస్టర్లు వేశారు. అలాగే యంత్రాలతో పనులు చేయించి కూలీలకు మస్టర్లు వేయడం, అసలు పనులు చేయకుండానే చేసినట్లు చూపడం, అంతో ఇంతో చేసి అధికంగా చూపడం వంటి అనేక అక్రమాలకు సిబ్బంది పాల్పడ్డారు. అందులో స్థానిక వైసీపీ నేతలు, డ్వామా సిబ్బంది వాటాలు తీసుకొని పైస్థాయి అధికారులకు కూడా పంచారు. ఈ తరహా చర్యలకు అప్పట్లో డ్వామా జిల్లా అధికారులుగా ఉన్న వారు తమ వాటాలు తీసుకొని ప్రోత్సహించారన్న విమర్శలు ఉన్నాయి.

అంతా నామమాత్రమే..

వాస్తవానికి ఏటా జరిగిన పనులపై సామాజిక తనిఖీలను సోషల్ ఆడిట్ బృందాలు చేస్తాయి. గుర్తించిన అక్రమాలు, అవకతవకలపై మండల స్థాయిలో ప్రజావేదిక నిర్వహించి సమీక్ష చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. అయితే వైసీపీ పాలనలో సామాజిక తనిఖీలు, ప్రజావేదికల సమీక్షలు మొత్తం ఒక ప్రహసనంగా సాగాయి. ఆ సామాజిక తనిఖీలలో నాడు పీడీగా ఉన్న శీనారెడ్డి పాల్గొని అక్రమాలకు పాల్పడిన వారికి అండగా నిలిచారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఆ బృందాల నివేదికలే నామమాత్రంగా ఉండగా, వారు గుర్తించి నమోదు చేసినవి కూడా పీడీ శీనారెడ్డి ప్రజావేదికలోనే కొంత, అనంతరం అక్రమాలకు పాల్పడిన సిబ్బందిని వ్యక్తిగతంగా విచారణ చేసే సమయంలో మరి కొంత రద్దుచేసి నామమాత్రపు ఫైన్‌తో వదిలేశాడన్న ఆరోపణలు వచ్చాయి. తద్వారా ఆయన భారీగా లబ్ధిపొందారన్న విమర్శలు బలంగా ఉన్నాయి.

వెలుగుచూస్తున్న అక్రమాలు

ప్రస్తుతం శీనారెడ్డిపై త్రిసభ్య కమిటీ నిర్వహిస్తున్న విచారణలోనూ ఈ అంశాలు ప్రధానంగా ఉన్నాయి. జిల్లాస్థాయిలో పర్యవేక్షణ చేసే అధికారి తీరు అలా ఉండటంతో యథేచ్ఛగా అవినీతి, అక్రమాలు సాగాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాకతో ఈ అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. జిల్లాలో 2023-24 సంవత్సరానికి సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక పలు మండలాల్లో సామాజిక తనిఖీలు, మండల స్థాయి ప్రజావేదికలు జరగ్గా భారీగా అవినీతి బయటపడింది. ఆ పనులన్నీ పీడీగా శీనారెడ్డి పనిచేసిన కాలంలోనే జరగ్గా ప్రజావేదికలు కూటమి ప్రభుత్వం వచ్చాక జరిగాయి. కాగా ఇటీవల సామాజిక తనిఖీలు, ప్రజావేదికలు జరిగిన మండలాల్లో ముండ్లమూరు, పీసీపల్లి, సీఎస్‌పురం, దోర్నాల మండలాల్లో అధికంగా అవినీతి, అక్రమాలు జరిగినట్లు తేలడంతో సంబంధిత మండలాల్లోని మొత్తం 27మంది సిబ్బందిపై వేటుపడింది.

కోట్లలోనే స్వాహా చేశారు..

సీఎస్‌పురంలో ఏపీవో టి.వాక్యవతితోపాటు మరో ఆరుగురు టెక్నికల్ అసిస్టెంట్లు(టీఏ), పీసీపల్లి మండలంలో ఏపీవో సుబ్బారావుతోపాటు అంతకు ముందు పనిచేసిన మరో ఏపీవో కె.వెంకటేశ్వర్లు, మరో ఐదుగురు టీఏలు, ఒక ఇంజనీరింగ్ కన్సల్టెంట్(ఈసీ), మండలకేంద్రమైన కంప్యూటర్ ఆపరేటర్‌ను కూడా సస్పెండ్ చేశారు. ఇక దోర్నాల మండలంలో ఉన్న ఐదుగురు టీఏలపై సస్పెన్షన్ పడగా అక్కడ ఏపీవోగా పనిచేస్తున్న ఉద్యోగి అంతకుముందు పనిచేసిన మండలంలో సస్పెండ్ కావడంతో ఈ మండలంలో అవకతవకలపైనా నోటీసు ఇచ్చారు. ముండ్లమూరు మండలంలో ఏపీవో కొండయ్య, ఈసీ ప్రసాద్‌తోపాటు మరో నలుగురు టీఏలపైనా సస్పెన్షన్ వేటుపడింది. ఆ మండలాల్లో కోట్లాది రూపాయల మేర నిధుల మేత జరిగినట్లు తెలుస్తోంది. ముండ్లమూరు మండలంలో ఏకంగా రూ.1.47కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలగా పీసీపల్లి మండలంలో రూ.61.77 లక్షలు, దోర్నాల మండలంలో రూ.27లక్షలు అవినీతి ఈ సిబ్బంది ద్వారా జరిగినట్లు గుర్తించారు. సీఎస్‌పురంలోనూ రూ.కోటి మేర ఉన్నట్లు తెలుస్తోంది.

అంతా రికవరీ చేస్తాం: పీడీ

ఈ వ్యవహారంపై ప్రస్తుత డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ స్పందిస్తూ పారదర్శకంగా ఉపాధి పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో జరిగిన అక్రమాలను సోషల్ ఆడిట్ బృందాలు గుర్తించడంతో కలెక్టర్ ఆదేశాలతో సిబ్బందిపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. వారి నుంచి ఆయా మొత్తాలను రికవరీ చేస్తామన్నారు. ఈ విషయంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.



నేటి నుంచి రేషన్ పంపిణీ

● పూర్తిస్థాయిలో వచ్చిన పంచదార, బియ్యం, కందిపప్పు

● షాపులకు 70 శాతం కందిపప్పు సరఫరా

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బుధవారం నుంచి రేషన్ పంపిణీ ప్రారంభంకానుంది. నూతన సంవత్సరం రోజు నుంచే ఇచ్చేందుకు పౌరసరఫరాల శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉండగా మొబైల్ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నారు. జిల్లాలో 1,392 చౌక ధరల దుకాణాల పరిధిలో 6.70 లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయి. అందుకోసం 10,500 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఆయా రేషన్ దుకాణాలకు తరలించారు. 450 మెట్రిక్ టన్నుల పంచదార, 400 మెట్రిక్ టన్నుల కందిపప్పు వచ్చింది. అయితే కందిపప్పు జనవరి నెలకు సంబంధించి 70శాతం మాత్రమే చేరింది. ఇప్పటికే ఆ కందిపప్పును రేషన్ షాపులకు తరలించారు. మిగిలిన 30శాతం కూడా వెంటనే వచ్చే అవకాశం. ముందుగా మొబైల్ వాహనాల ద్వారా పంపిణీ చేసే ప్రాంతాలకు పూర్తిస్థాయిలో బియ్యం, కందిపప్పు, పంచదారను సరఫరా చేశారు.

సీఐలకు తీపి కబురు

● పలువురికి డీఎస్పీలుగా ఉద్యోగోన్నతి ● జాబితా సిద్ధం చేసిన డీజీపీ కార్యాలయం

గుంటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కొత్త సంవత్సరంలో రేంజి పరిధిలోని గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని సీఐలకు తీపికబురు అందనున్నది. ఎంతోకాలంగా ఉద్యోగోన్నతి కోసం ఎదురుచూస్తున్న సీఐలు దీనిని నూతన సంవత్సర కానుకగా భావిస్తున్నారు. 1995, 1996, 1999, 2003 బ్యాచ్ ఎస్ఐలకు త్వరలో డీఎస్పీలుగా ఉద్యోగోన్నతి లభించబోతోంది. ఈ మేరకు ఇప్పటికే డీజీపీ కార్యాలయం రాష్ట్ర వ్యాప్తంగా సీనియారిటీ ప్రకారం 155 మంది సీఐల జాబితాను ఉద్యోగోన్నతి కోసం సిద్ధం చేసింది. గుంటూరు రేంజ్‌కి సంబంధించి ఆ జాబితాలో ఉన్న సీఐల వివరాలు ఇలా ఉన్నాయి..

1995 బ్యాచ్

కే.వెంకటేశ్వర్లు, బెల్లం శ్రీనివాసరావు, సీహెచ్ చంద్రమౌళి, యూ.సత్యనారాయణ, జీ.పూర్ణచంద్రరావు, ఎం.వెంకట సుబ్బారావు, అశహరి శ్రీనివాస్, కే.వేమారెడ్డి, ఎన్.సత్యనారాయణ, టీఎక్స్ అజయ్‌కుమార్, సీ.మాణిక్యరావు, సీహెచ్‌వీ.శేషయ్య, కేవీ రాఘవేంద్రరావు, మద్ది శ్రీనివాసరావు, పీ.కరుణాకర్‌రావు, వీ.శ్రీరామ్, ఎస్‌వీ రాజశేఖరరెడ్డి, జీ తిరుమలరావు, ఎస్.శ్రీనివాసులురెడ్డి

1996 బ్యాచ్

ఎస్.శ్రీకాంత్‌బాబు, ఐ.శ్రీనివాసన్, ఎస్.రామారావు, పీ మాధవరావు, ఎం.లక్ష్మణ్, ఎస్.ఆంథోనీరాజు, పీ. కిశోర్‌బాబు, బత్తుల శ్రీనివాసరావు, జీ.మంగారావు, బీటీ నాయక్, డీ.వెంకన్నచౌదరి, జీ వెంకటేశ్వర్లు, కొంకా శ్రీనివాసరావు, బీ.చిన్నమల్లయ్య

1999 బ్యాచ్

బీ.రమేష్‌బాబు, ఆర్.ధర్మేంద్రబాబు ఏ.అశోక్‌కుమార్, బీ.కల్యాణరాజు, యూ.సుధాకర్‌రావు, ఏవీ రమణ, ఎం.హైమారావు, ఐ వెంకటేశ్వర్లురెడ్డి, షేక్ కరిముల్లాషావలి, ఆర్ఎస్. కిశోర్‌కుమార్, వీ భూషణం, డీ.మల్లికార్జునరావు, యూవీ శోభన్‌బాబు

2003 బ్యాచ్

బీ.నాగరాజు (2008), షేక్ సుల్తాన్‌బాషా (2008), మాకినేని శ్రీనివాసరావు (2008), టీ.సంజీవ్‌కుమార్, బీ.పాపారావు, టీ విజయకృష్ణ, కొండవీటి శ్రీనివాసరావు, ఏఎస్.రామకృష్ణారెడ్డి, జీ.రామారావు, వో.దుర్గాప్రసాద్, జీ.రవికుమార్, వీ.సుధాకర్‌రెడ్డి, బీ కోటేశ్వరరావు, జీ.నారాయణ, పీవీ.ఆంజనేయులు, మారీదు శ్రీనివాసరావు

జాతీయ పోటీలకు ఖోఖో జట్టు ఎంపిక



రాష్ట్ర ఖోఖో జట్టుకు ఎంపికయిన క్రీడాకారులతో క్రీడాధికారులు

పంగులూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : 38వ జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొనే రాష్ట్ర ఖోఖో పురుషుల జట్టు మంగళవారం పంగులూరులో ఎంపికైంది. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి 37 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వారిలో 25 మందిని క్రీడాధికారులు ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో పంగులూరు ఎంఎస్ఆర్ అండ్ బీఎస్ఎం జూనియర్ కళాశాలలో ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో ఈ ఎంపిక కార్యక్రమం జరిగింది. ఎంపికకు పరిశీలకులుగా నెల్లూరు డీఎస్‌డీవో కేకే యతిరాజు, ప్రకాశం జిల్లా ఖోఖో కోచ్ డీఎల్‌రెడ్డి, కార్యదర్శి బి.కాశీవిశ్వనాథరెడ్డి, గుంటూరు జిల్లా కోశాధికారి పీడీ ఎం.వెంకటేశ్వర్లు, కె.హనుమంతరావు, రైల్వే క్రీడాకారుడు కె.శ్రీనివాసరావు పాల్గొని జట్టుకు క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులకు 1వ తేదీ నుంచి పంగులూరు ఎస్ఆర్ఆర్ అకాడమీలో 25వ తేదీ వరకు శిక్షణ ఉంటుందని ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.సీతారామిరెడ్డి తెలిపారు. ఎంపికైన జట్టు ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఉత్తరాఖండ్‌లో జరిగే 38వ జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఖోఖో అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ గరటయ్య, గ్రామస్థుల సహకారంతో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీతారామిరెడ్డి తెలిపారు. డీఎల్ రెడ్డి, అప్పారావు కోచ్‌లుగా, కె.శ్రీనివాసరావు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తారని తెలిపారు.

ఉమ్మడి ప్రకాశం అండర్-12 బాలుర జట్టు ఎంపిక

మేదరమెట్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయిలో అండర్-12 బాలుర జట్ల మధ్య జరిగే క్రికెట్ పోటీలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టును మంగళవారం ఎంపిక చేశారు. రావినూతలలోని రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ స్టేడియంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా అండర్-12 బాలుర జట్టు ఎంపికకు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన ఆటగాళ్లను విజయవాడలోని మౌలాపేటలో జనవరి 9 నుంచి జరిగే రాష్ట్రస్థాయి అండర్-12 బాలుర క్రికెట్ పోటీలలో ఇక్కడ ఎంపిక అయిన ఆటగాళ్లు పాల్గొంటారని ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కారుసాల నాగేశ్వరరావు తెలిపారు.

ఎంపికైన జట్టు ఇదే..

బి.లోకేష్, కెప్టెన్, ఎం.గగన్, వైస్ కెప్టెన్, ఎం.వర్షిత్, ఎన్. కమాల్ సంజీవ్, కె.సూరజ్, పి.ప్రణీత్, బి.అఖిలేష్, అబ్దుల్ అజీమ్, కె.మనుశ్రీ, బి.రాజా, ఎస్‌కే ఉస్మాన్, ఎస్‌కే మొహిద్, ఎస్‌కే మౌసీ, వి.మనీస్, టి. సుశాంత్ తేజ్, కె.తారకరామా, స్టాండ్ బైగా యు. వెంకటవర్షిత, యు.రోహన్ శివసాయి, వి.విక్కీ, కె.జశ్వంత్ ఎంపిక అయ్యారు. ఈ పోటీలకు సెలక్టర్లుగా పి.చంద్రశేఖర్, శ్రీనివాసరావు, అంపైర్లుగా బాబూరావు, రవి వ్యవహరించారు.



జట్టు ఎంపిక కోసం రావినూతల ఆర్ఎస్‌సీఏ స్టేడియంలో జరుగుతున్న పోటీలు

అవీ ఇవీ

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

తాళ్లూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పొదుపు మహిళలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించా లని దర్శి ఏరియా స్త్రీనిధి మేనేజర్ పవన్‌కల్యాణ్ అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఎంఎంఎస్ అధ్యక్షురాలు ఎం.సుజాత అధ్యక్షతన జరిగిన మండల మహిళా సమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. పొదుపు మహిళలు తీసుకున్న స్త్రీనిధి రుణాలను త్వరితగతిన చెల్లిస్తే అవసర మున్న తోటి పొదుపు మహిళలకు అందించే వీలుంటుందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం దేవరాజ్, భాగ్య లక్ష్మి, లీల, విజయలక్ష్మి, సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

వారం రోజుల్లో గోకులం షెడ్లు పూర్తిచేయాలి

తాళ్లూరు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): వారం రోజుల్లో గోకులం షెడ్లు పూర్తి చేసేలా ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కె.సుందరరామయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో చాంబర్‌లో ఉపాధి సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆ యన మాట్లాడారు. ఇంకా కొన్నిగ్రామాల్లో గోకులం షెడ్ల నిర్మాణాలు చేపట్టలేదన్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం వారం రోజుల వ్య వధిలో షెడ్లు పూర్తిచేయకుంటే లబ్ధిదారుల పేర్లను రద్దుపరిచి కొత్త వారికి అవకాశం కల్పిస్తారని చెప్పారు.

టిప్పర్ ఢీకొని వ్యక్తి దుర్మరణం

కనిగిరి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): టిప్పర్ ఢీకొని వ్యక్తి దుర్మర ణం పాలైన సంఘటన మంగళవారం పట్టణ సమీపంలోని గార్లపేట రోడ్డులో చోటుచేసుకుంది. ఎస్ఐ టిశ్రీరాం తెలిపిన వివరాల ప్రకా రం... మర్రిపూడి మండలం గార్లపేటకు చెందిన గుడిపాటి రామిరెడ్డి (36) బేల్దారి పనుల నిమిత్తం కనిగిరి వచ్చాడు. పనులు లేకపోవ టంతో బైక్‌పై స్వగ్రామానికి బయలుదేరాడు. పునుగోడు గ్రామ సమీ పంలో బైకు అదుపుతప్పి టిప్పర్ కిందపడటంతో రామిరెడ్డి అక్కడి కక్కడే మృతిచెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలిం చారు. కేసు నమోదు చేసుకొని విచారిస్తునట్టు ఎస్ఐ తెలిపారు.

భైరవకోనను సందర్శించిన డీఎస్పీ

సీఎస్‌పురం(పామూరు), డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలం లోని ప్రముఖ శైవ క్షేత్రమైన భైరవకోనను కనిగిరి నూతన డీఎస్పీ మహేశ్వరరావు మంగళవారం సందర్శించి పూజలు నిర్వహించారు ఒకే రాతిపై అద్భుతంగా చెక్కి ఉన్న ఆలయాల కళానైపుణ్యం, కొండ మీద నుంచి జాలు వారుతున్న వాటర్‌ఫాల్స్ అందాలను తిలకించారు. అనంతరం ఆలయ విశేషాలను అడిగి తెలుసుకొన్నారు. డీఎస్పీ వెంట ఎస్ఐ ఆర్.సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీపీ కోఆర్డినేటర్ రాంమోహన్ మృతి బాధాకరం

పామూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఐటీడీపీ మండల కోఆర్డి నేటర్ కోటపాటి రాంమోహన్ (40) అనారోగ్యంతో గుంటూరు అమ రావతి వైద్యశాలలో చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెం దా రు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మండల టీడీపీ నాయకులతో కలిసి బొట్ల గూడూరు గ్రామానికి వెళ్లి రాము మృతదేహంపై పూలమాలవేసి ని వాళులర్పించారు. రాము అకాల మృతి బాధాకరమన్నారు. సంతాపం తెలిపిన వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, ఐటీడీపీ స్టేట్ కో ఆర్డినేటర్ షేక్ షంషీర్, సయ్యద్ అమీర్‌బాబు మోపాడు ప్రాజెక్టు చై ర్మన్‌లు చుంచు కొండయ్య, ఎం.నరసింహారావు, కమ్మ ప్రసాద్, తది తరులు ఉన్నారు.

న్యూయర్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలి

పామూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): న్యూయర్ వేడుకల్లో గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలను వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ ఎం.భీమానాయక్ హెచ్చరించారు. నూతన సంవత్సరం వేడుకలు సందర్భంగా డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్‌లు, వినియోగిస్తే ఉపేక్షించేదిలేదన్నారు.

న్యూయర్ సందర్భంగా యువకులు హద్దు మీరితే చర్యలు తప్పవని ఎస్ఐ టి.కిశోర్‌బాబు హెచ్చరించారు. మంగళవారం రాత్రి పట్టణంలో గస్తీ తిరుగుతూ వాహనాలను తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామ ని హెచ్చరించారు.

మిరపలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

దొనకొండ, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): మిరప పంటను ఆశించిన నల్లతామర పురుగుల నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి లక్ష్మీనారా యణ సూచించారు. మంగళవారం మండలంలోని పోలేపల్లి, చందవరం గ్రామాల్లో మిర్చి, వరి పైర్లను పరిశీలించారు. వీటి నివారణకు ముందుగా గట్ల మీద ఉన్న కలుపును తీసివేయాలని, నత్రజని ఎరువును మొ తాదుకు మించి వాడరాదని చెప్పారు. ఎకరాకు నీలం రంగు జిగురు అట్టలను 30 నుండి 40 వరకు పెట్టుకోవాలన్నారు. తొలి దశలో ఐదు శాతం వేప గింజల కషాయాన్ని లేదా వేపనూనె 10వేల పీపీఎం ఒక లీటరు నీటితో కలిపి చల్లాలన్నారు. పురుగు ఉధృతిని బట్టి స్పైనోసాడ్ 0.25 మి.లీ లేదా సైయాంట్రా నిలిపిరోల్ 1.2 ఎం.ఎల్ లేక స్పైనటోరాం 1మి.లీ లీటరు నీటితో కలిపి వారంలో రెండుసార్లు పిచకారీ చేయాలన్నారు.

దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డా॥ గొట్టిపాటి లక్ష్మీ లలిత్‌సాగర్ దంపతులకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

రైతు బాంధవుడు, ఆదర్శనేత, కనిగిరి అభివృద్ధిప్రధాత
మా ప్రియతమ కనిగిరి శాసనసభ్యులు
డా॥ గొట్టిపాటి లక్ష్మీ-లలిత్‌సాగర్ దంపతులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

HAPPY NEW YEAR



మట్టా సుబ్బారెడ్డి
మండల టీడీపీ మాజీ అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకులు
మారెళ్ల, ముండ్లమూరు మండలం



నూతన సంవత్సర శుభాకాంక్షలు

అనతికాలంలోనే దర్శి నియోజకవర్గాన్ని ప్రజలు ఆశించినవిధంగా
అభివృద్ధి చేస్తూ నియోజకవర్గాన్ని నెంబర్‌వన్ స్థానంలో నిలిపిన
ఆదర్శ దంపతులు అయిన దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి
డా॥ గొట్టిపాటి లక్ష్మీ-లలిత్‌సాగర్ దంపతులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

HAPPY NEW YEAR




బిజ్జం వెంకట సుబ్బారెడ్డి
తెలుగు యువ నాయకులు
పసుపుగల్లు, ముండ్లమూరు మండలం

2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

పేదల పెన్నిధి, ఆదర్శనేత, ప్రజా శ్రేయస్సుకోసం
నిరంతరం పరితపించే ప్రజా నాయకులు,
దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి
డా॥ గొట్టిపాటి లక్ష్మీ-లలిత్‌సాగర్ దంపతులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు



కందిమళ్ల చంద్రమౌళి
పీడీసీసీ బ్యాంక్ జిల్లా మాజీ డైరెక్టర్,
సీనియర్ టీడీపీ నాయకులు,
సింగనపాలెం, ముండ్లమూరు(మం)



మానం నరసింహారావు
మాజీ సర్పంచ్, టీడీపీ నాయకులు,
సింగనపాలెం,
ముండ్లమూరు(మం)

నూతన సంవత్సర శుభాకాంక్షలు

అభివృద్ధి ప్రధాత, పేదల పెన్నిది, ప్రజల పక్షాన నిరంతరం శ్రమిస్తున్న
దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి
డా॥ గొట్టిపాటి లక్ష్మీ-లలిత్‌సాగర్ దంపతులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

HAPPY NEW YEAR



చాగంటి హనుమంతరావు
టీడీపీ సీనియర్ నాయకురాలు,
తూర్పుకంభంపాడు, ముండ్లమూరు(మం)

2025 Wish you a Happy New Year

ఆదర్శ నాయకురాలు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి,
దర్శి నియోజకవర్గ ముద్దు బిడ్డ
డా॥ గొట్టిపాటి లక్ష్మీ-లలిత్‌సాగర్ దంపతులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

HAPPY NEW YEAR




వేముల పద్మ జానకిరామయ్య
మండల వైస్ ఎంపీపీ, ఉమామహేశ్వర అగ్రహారం
ముండ్లమూరు మండలం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాభిమాన నేత, ప్రియతమ నాయకురాలు,
అభివృద్ధిప్రధాత, దర్శి నియోజకవర్గ ఆణిముత్యం
డా॥ గొట్టిపాటి లక్ష్మీ-లలిత్‌సాగర్ దంపతులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

HAPPY NEW YEAR



నిడమానూరి శ్రీనివాసరావు
మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకులు
కెల్లంపల్లి, ముండ్లమూరు మండలం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఆశలు, ఆశయాల కోసం నిరంతరం పోరాటం చేస్తూ
ప్రజా సేవకులుగా, ప్రజల మనస్సు దోచుకున్న
దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి
డా॥ గొట్టిపాటి లక్ష్మీ-లలిత్‌సాగర్ దంపతులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

HAPPY NEW YEAR



కుంటా ఏగేశ్వరి సుబ్బారావు
ఎంపీటీసీ సభ్యులు, కెల్లంపల్లి,
ముండ్లమూరు మండలం

Wish you a Happy New Year

అభివృద్ధి ప్రదాత, పేదల పెన్నిధి, దర్శి నియోజకవర్గ
ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రజా నాయకులు
దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి
డా॥ గొట్టిపాటి లక్ష్మీ-లలిత్‌సాగర్ దంపతులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

HAPPY NEW YEAR




చాగంటి రాంబాబు
తూర్పుకంభంపాడు, ముండ్లమూరు మండలం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

పేదల పెన్నిది, ఆదర్శనేత, ప్రజా శ్రేయస్సుకోసం
నిరంతరం పరితపించే ప్రజా నాయకులు,
దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి
డా॥ గొట్టిపాటి లక్ష్మీ-లలిత్‌సాగర్ దంపతులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

HAPPY NEW YEAR



ఏరేసి వెంకటేశ్వరరెడ్డి
టీడీపీ సీనియర్ నాయకులు, పులిపాడు, ముండ్లమూరు(మం)

నూతన సంవత్సర శుభాకాంక్షలు

అభివృద్ది ప్రధాత, పేదల పెన్నిది,
ప్రజల పక్షాన నిరంతరం శ్రమిస్తున్న
దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి
డా॥ గొట్టిపాటి లక్ష్మీ-లలిత్‌సాగర్ దంపతులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

HAPPY NEW YEAR



రాగిపిండి నాగేశ్వరరెడ్డి
టీడీపీ యువ నాయకులు, రిటైర్డ్ మిలటరీఉద్యోగి,
ముండ్లమూరు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఆదర్శ నాయకురాలు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి,
దర్శి నియోజకవర్గ ముద్దు బిడ్డ
డా॥ గొట్టిపాటి లక్ష్మీ-లలిత్‌సాగర్ దంపతులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

HAPPY NEW YEAR



గూడాల సాంబశివారెడ్డి
టీడీపీ యువ నాయకులు, పసుపుగల్లు
ముండ్లమూరు మండలం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాభిమాన నేత, ప్రియతమ నాయకురాలు,
అభివృద్ధిప్రధాత, దర్శి నియోజకవర్గ ఆణిముత్యం
డా॥ గొట్టిపాటి లక్ష్మీ-లలిత్‌సాగర్ దంపతులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

HAPPY NEW YEAR



చొప్పరపు నాగేశ్వరరావు
మాజీ సర్పంచ్, తమ్ములూరు, ముండ్లమూరు(మం)

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఆదర్శ నాయకురాలు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి,
దర్శి నియోజకవర్గ ముద్దు బిడ్డ
డా॥ గొట్టిపాటి లక్ష్మీ-లలిత్‌సాగర్ దంపతులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

HAPPY NEW YEAR



పెనుమచ్చ రవికుమార్ రాజ
రాజుగారి చేపల చెరువు, ఉమామహేశ్వర అగ్రహారం,
ముండ్లమూరు మండలం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాభిమాన నేత, ప్రియతమ నాయకురాలు,
అభివృద్ధిప్రధాత, దర్శి నియోజకవర్గ ఆణిముత్యం
డా॥ గొట్టిపాటి లక్ష్మీ-లలిత్‌సాగర్ దంపతులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

HAPPY NEW YEAR



మేదరమెట్ల కొండలరావు
టీడీపీ సీనియర్ నాయకులు
వేంపాడు, ముండ్లమూరు మండలం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఆశలు, ఆశయాల కోసం నిరంతరం పోరాటం చేస్తూ
ప్రజా సేవకులుగా, ప్రజల మనస్సు దోచుకున్న
దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి
డా॥ గొట్టిపాటి లక్ష్మీ-లలిత్‌సాగర్ దంపతులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

HAPPY NEW YEAR



కట్టా చిన వెంకంబొట్లు
టీడీపీ నాయకులు, బసవాపురం,
ముండ్లమూరు మండలం

నూతన సంవత్సర శుభాకాంక్షలు

అభివృద్ధి ప్రదాత, పేదల పెన్నిధి, దర్శి నియోజకవర్గ
ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రజా నాయకులు
దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి
డా॥ గొట్టిపాటి లక్ష్మీ-లలిత్‌సాగర్ దంపతులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

HAPPY NEW YEAR



తాళ్ళ ఇంద్రసేనారెడ్డి
టీడీపీ యువ నాయకులు, శ్రీనివాసనగర్
కెల్లంపల్లి పంచాయతీ, ముండ్లమూరు మండలం





సీఎంతో భేటీ చాటుమాటు వ్యవహారం కాదు

● మీ రాజకీయాల కోసం చిత్రపరిశ్రమను వాడుకోవద్దు ● కేటీఆర్‌కు దిల్‌రాజు హితవు

అనవసర వివాదాల్లోకి తెలుగు చిత్ర పరిశ్రమను లాగి, లేనిపోని రాజకీయాలను ఆపాదించొద్దు, రాజకీయ దాడి, ప్రతి దాడులకు దయచేసి పరిశ్రమను వాడుకోవద్దు అని ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, నిర్మాత దిల్‌రాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పరిశ్రమను లక్ష్యంగా మార్చుకున్నారనీ, సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనను వాడుకొని సినిమావాళ్లతో సెటిల్‌మెంట్ చేసుకొని ఇప్పుడు సైలెంట్ అయ్యారని మీడియా చిట్‌చాట్‌లో కేటీఆర్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలను ఖండిస్తూ దిల్‌రాజు సోషల్ మీడియా ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జరిగిన తెలుగు చలనచిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధాకరం అన్నారు. ఇదేమీ ఒకరిద్దరితో చాటుమాటున జరిగిన వ్యవహారం కాదని స్పష్టం చేశారు. తెలుగు చిత్ర పరిశ్రమ బాగోగుల గురించి, స్నేహ పూర్వక వాతావరణంలో ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశంతో తెలుగు చిత్ర పరిశ్రమ చాలా సంతృప్తిగా ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పయనంలో తెలుగు చిత్ర పరిశ్రమ భాగస్వామ్యాన్ని సీఎం గుర్తించారు, రాష్ట్రాభివృద్ధి, సామాజిక సంక్షేమానికి, మా వంతు బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని కోరారని తెలిపారు. హైదరాబాద్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలనే సీఎం బలమైన సంకల్పాన్ని తెలుగు చిత్ర పరిశ్రమగా ప్రతినిధులుగా మేమంతా స్వాగతించాం అని పేర్కొన్నారు. లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తున్న తెలుగు చిత్ర పరిశ్రమకు అన్ని ప్రభుత్వాల సహకారం, ప్రజలందరి ప్రోత్సాహం ఉంటుందని ఆకాంక్షించారు.



వేటు పడింది

● 27 మంది ఉపాధి పథకం సిబ్బందిపై చర్యలు

● పనులలో అక్రమాల నేపథ్యంలో సస్పెండ్ చేసిన కలెక్టర్

ఒంగోలు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఉపాధి స్వాహాకారులపై చర్యలు మొదలయ్యాయి. జిల్లాలో గత వైసీపీ పాలనలో ఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయి. నాటి వైసీపీ నాయకులు, మండల స్థాయిలో డ్వామా సిబ్బంది పెద్దఎత్తున అవినీతికి పాల్పడి పంచుకతిన్నారు. ఆ అక్రమాలు పలు మండలాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీల (సోషల్ ఆడిట్)లో బయటపడింది. దీంతో ఒకేసారి నాలుగు మండలాలకు చెందిన 27 మంది మండల స్థాయి సిబ్బందిపై వేటుపడింది. దొర్నాల, ముండ్లమూరు, సీఎస్‌పురం, పీసీపల్లి మండలాలకు చెందిన ఏపీవో, టీఏలు, ఈసీలు మొత్తాన్ని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ తమీమ్ అన్సారియా తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.

దొంగమస్టర్లు.. ఆపై వాటాలు

గ్రామాల్లో ఉండే కూలీలతో ఉపాధి హామీ పనులు చేయించాలి. అయితే స్థానికంగా నివాసం ఉండని వారు, ఇతర ప్రాంతాల్లో చదువుకునే వారు, ఉద్యోగాలు చేస్తున్న వారి పేర్లతో దొంగ మస్టర్లు వేశారు. అలాగే యంత్రాలతో పనులు చేయించి కూలీలకు మస్టర్లు వేయడం, అసలు పనులు చేయకుండానే చేసినట్లు చూపడం, అంతో ఇంతో చేసి అధికంగా చూపడం వంటి అనేక అక్రమాలకు సిబ్బంది పాల్పడ్డారు. స్థానిక వైసీపీ నేతలు, డ్వామా సిబ్బంది వాటాలు తీసుకొని పైస్థాయి అధికారులకు కూడా పంచారు.

వాస్తవానికి ఏటా జరిగిన పనులపై సామాజిక తనిఖీలను సోషల్ ఆడిట్ బృందాలు చేస్తాయి. గుర్తించిన అక్రమాలు, అవకతవకలపై మండల స్థాయిలో ప్రజావేదిక నిర్వహించి సమీక్ష చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. వైసీపీ పాలనలో సామాజిక తనిఖీలు, ప్రజావేదికల సమీక్షలు మొత్తం ఒక ప్రహసనంగా సాగాయి. ఆ సామాజిక తనిఖీలలో నాడు పీడీగా ఉన్న శీనారెడ్డి పాల్గొని అక్రమాలకు పాల్పడిన వారికి అండగా నిలిచారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఆ బృందాల నివేదికలే నామమాత్రంగా ఉండగా, వారు గుర్తించి నమోదు చేసినవి కూడా పీడీ శీనారెడ్డి ప్రజావేదికలోనే కొంత, అనంతరం అక్రమాలకు పాల్పడిన సిబ్బందిని వ్యక్తిగతం గా విచారణ చేసే సమయంలో మరి కొంత రద్దుచేసి నామమాత్రపు ఫైన్‌తో వదిలేశాడన్న ఆరోపణలు వచ్చాయి.

వెలుగుచూస్తున్న అక్రమాలు

ప్రస్తుతం శీనారెడ్డిపై త్రిసభ్య కమిటీ నిర్వహిస్తున్న విచారణలోనూ ఈ అంశాలు ప్రధానంగా ఉన్నాయి. జిల్లాలో 2023-24 సంవత్సరానికి సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక పలు మండలాల్లో సామాజిక తనిఖీలు, మండల స్థాయి ప్రజావేదికలు జరగ్గా భారీగా అవినీతి బయటపడింది. ఆ పనులన్నీ పీడీగా శీనారెడ్డి పనిచేసిన కాలంలోనే జరగ్గా ప్రజావేదికలు కూటమి ప్రభుత్వం వచ్చాక జరిగాయి. ఇటీవల సామాజిక తనిఖీలు, ప్రజావేదికలు జరిగిన మండలాల్లో ముండ్ల మూరు, పీసీపల్లి, సీఎస్‌పురం, దొర్నాల మండలాల్లో అధికంగా అవినీతి, అక్రమాలు జరిగినట్లు తేలడంతో సంబంధిత మండలాల్లోని మొత్తం 27మంది సిబ్బందిపై వేటుపడింది.

కోట్లలోనే స్వాహా చేశారు..

సీఎస్‌పురంలో ఏపీవో టి.వాక్యవతితోపాటు మరో ఆరుగురు టెక్నికల్ అసిస్టెంట్లు(టీఏ), పీసీపల్లి మండలంలో ఏపీవో సుబ్బారావుతోపాటు అంతకు ముందు పనిచేసిన మరో ఏపీవో కె.వెంకటేశ్వర్లు, మరో ఐదుగురు టీఏలు, ఒక ఇంజనీరింగ్ కన్సల్టెంట్(ఈసీ), కంప్యూటర్ ఆపరేటర్‌ను కూడా సస్పెండ్ చేశారు. దొర్నాల మండలంలో ఉన్న ఐదుగురు టీఏ లపై సస్పెన్షన్ పడగా అక్కడ ఏపీవోగా పనిచేస్తున్న ఉద్యోగి అంతకుముందు పనిచేసిన మండలంలో సస్పెండ్ కావడంతో ఈ మండలంలో అవకతవకలపైనా నోటీసు ఇచ్చారు. ముండ్లమూరు మండలంలో ఏపీవో కొండయ్య, ఈసీ ప్రసాద్‌తోపాటు మరో నలుగురు టీఏలపైనా సస్పెన్షన్ వేటుపడింది. ముండ్లమూరు మండలంలో రూ.1.47కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలగా పీసీపల్లి మండలంలో రూ.61.77 లక్షలు, దొర్నాల మండలంలో రూ.27లక్షలు అవినీతి ఈ సిబ్బంది ద్వారా జరిగినట్లు గుర్తించారు. సీఎస్‌పురంలోనూ రూ.కోటి మేర ఉన్నట్లు తెలుస్తోంది.

అంతా రికవరీ చేస్తాం: పీడీ

ఈ వ్యవహారంపై ప్రస్తుత డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ స్పందిస్తూ పారదర్శకంగా ఉపాధి పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో జరిగిన అక్రమాలను సోషల్ ఆడిట్ బృందాలు గుర్తించడంతో కలెక్టర్ ఆదేశాలతో సిబ్బందిపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. వారి నుంచి ఆయా మొత్తాలను రికవరీ చేస్తామన్నారు.





ఆంధ్రజ్యోతి

బుధవారం 1, జనవరి 2025 బాపట్ల 4 పేజీలు





అందరివాడు

ఘనాపాటి గొట్టిపాటి అనగానే నిన్నటి తరానికి గుర్తుకొచ్చే పేరు దివంగత గొట్టిపాటి హనుమంతరావు.. నేడు అందరివాడు అంటే ఠక్కున ప్రజలు చెప్పేపేరు మంత్రి గొట్టిపాటి రవికుమార్. రెండు దశాబ్దాలుగా రవికుమార్ రాజకీయంగా వ్యవహరించిన తీరే అందుకు కారణమని చెప్పుకోవచ్చు. ఒకటి.. రెండు.. మూడు సార్లు కాదు, వరుసగా ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయాన్ని సాధించినా ఎటువంటి దర్పం ప్రదర్శించకపోవడం, పాలనా తీరుతో ప్రజల మన్ననలు అందుకోవడం ఆయన ప్రత్యేకత. ప్రస్తుతం రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న అద్దంకి నియోజకవర్గంలో ఆయన కాలుమోపని గడప, పలుకరించని సామాన్యులు ఉండరంటే అతిశయోక్తి కాదు. కుటుంబపరమైన కక్షలు, కార్పణ్యాలకు దూరమైన వారు మినహా అందరూ ఆయన పలకరింపు అందుకున్న వారే. ఏ ఇంటికి కష్టమొచ్చినా, ఎవరికి ఇబ్బంది ఎదురైనా నేనున్నానంటూ వ్యక్తిగతంగానూ, ప్రభుత్వపరంగానూ చేయూతనివ్వడం ఆయన శైలి. ప్రస్తుతం మంత్రిగా హోదా పెరిగినప్పటికీ అదేతరహా జీవన శైలితో ముందుకు సాగుతున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యుత్‌శాఖలో అనేక మార్పులు తెచ్చారు. విద్యుదాఘాతానికి గురైన బాధిత కుటుంబాలకు ఆగమేఘాలపై రూ.5లక్షల పరిహారాన్ని అందించేలా చర్యలు తీసుకున్నారు. వరద బాధిత ప్రాంతాల్లో పనిచేస్తూ మృతి చెందిన విద్యుత్ శాఖ ఉద్యోగి కుటుంబానికి రూ.30లక్షలకుపైగా పరిహారాన్ని అందించి ఆశాఖ ఉద్యోగులకు భరోసా కల్పించారు. నిరాడంబరంగా ఉంటూ నిజాయితీగా నడుచుకుంటూ విద్యుత్‌శాఖ నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సైతం రవికుమార్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఇటు ప్రభుత్వంలోనూ, అటు పార్టీలోనూ ప్రోత్సహిస్తున్నారు. అందుకే ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు పెద్దఎత్తున ప్రజానీకం సిద్ధమైంది.



సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గొట్టిపాటి కృషి

సదస్సుల్లో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి



అర్జీలు తీసుకుంటున్న విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : భూసమస్యలతోపాటు సాధారణ సమస్యలు సైతం లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు మంత్రి రవికుమార్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. ప్రతి గ్రామంలో నిర్వహించే సదస్సుల్లో పాల్గొని ప్రజలు ఇచ్చే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తున్నారు. కొందరు చెప్పే వ్యక్తిగత సమస్యలను ఓపిగ్గా విని తక్షణ పరిష్కారానికి మార్గాలు చూపెడుతున్నారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రజలను ఆప్యాయతతో పలకరించడమేగాక సమస్యలను సావధానంగా తెలుసుకుంటున్నారు. అందులో భాగంగా ఇటీవల పలు గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో మంత్రి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా సందర్భాల్లో రవికుమార్ మాట్లాడుతూ అవినీతికి తావులేకుండా అవకతవకలకు జరగకుండా పాలన సాగించటమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామాలలో జరిగే రెవెన్యూ సదస్సులో వచ్చే ప్రతి అర్జీనీ నమోదు చేసి పరిష్కరించాలని అధికారులను ఆదేశిస్తున్నారు. చిన్న సమస్యే కదా అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్‌లో జటిలమవుతాయని సున్నితంగా హెచ్చరికలు జారీ చేశారు. వీఆర్వోలు నిబద్ధతతో పనిచేసి సమస్యలను పరిష్కరించాలని చెబుతున్నారు. గత ప్రభుత్వం నిర్వహించిన రీసర్వేలో పలు సమస్యలు తలెత్తాయని, వాటిని సరిదిద్దాలని ఆదేశిస్తున్నారు. నిషేధిత జాబితాలో కొన్ని రకాల భూములు, దేవదాయ శాఖ భూములుగా నమోదయ్యాయని, ఆ విషయంలో రెవెన్యూ, దేవదాయశాఖ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు సమన్వయంతో పనిచేసి పరిష్కరించాలని చెబుతున్నారు. విజయవాడ-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణం సమయంలో భూమికి, అందులో ఉన్న పంటలకు పరిహారం ఇచ్చిన తరువాతే రోడ్డు నిర్మాణం చేసుకోనివ్వాలని అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన రైతులకు సూచించారు. ఊటబావులు, గుండ్లకమ్మ బ్రిడ్జి వద్ద ఇసుక తవ్వకాలు చేయకుండా చర్యలు చేపట్టాలన్నారు.

జాతీయ పోటీలకు ఖోఖో జట్టు ఎంపిక



ఎంపికయిన క్రీడాకారులతో క్రీడాధికారులు

పంగులూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : 38వ జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొనే రాష్ట్ర ఖోఖో పురుషుల జట్టు మంగళవారం పంగులూరులో ఎంపికైంది. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి 37 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వారిలో 25 మందిని క్రీడాధికారులు ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో పంగులూరు ఎంఎస్‌ఆర్ అండ్ బీఎస్‌ఎం జూనియర్ కళాశాలలో ఎస్‌ఆర్‌ఆర్ ఖోఖో అకాడమీలో ఈ ఎంపిక కార్యక్రమం జరిగింది. ఎంపికకు పరిశీలకులుగా నెల్లూరు డీఎస్‌డీవో కేకే యతిరాజు, ప్రకాశం జిల్లా ఖోఖో కోచ్ డీఎల్‌రెడ్డి, కార్యదర్శి బి.కాశీవిశ్వనాథరెడ్డి, గుంటూరు జిల్లా కోశాధికారి పీడీ ఎం.వెంకటేశ్వర్లు, కె.హనుమంతరావు, రైల్వే క్రీడాకారుడు కె.శ్రీనివాసరావు పాల్గొని జట్టుకు క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులకు 1వ తేదీ నుంచి పంగులూరు ఎస్‌ఆర్‌ఆర్ అకాడమీలో 25వ తేదీ వరకు శిక్షణ ఉంటుందని ఖోఖో అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.సీతారామిరెడ్డి తెలిపారు. ఎంపికైన జట్టు ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఉత్తరాఖండ్‌లో జరిగే 38వ జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఖోఖో అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ గరటయ్య, గ్రామస్థుల సహకారంతో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీతారామిరెడ్డి తెలిపారు. డీఎల్ రెడ్డి, అప్పారావు కోచ్‌లుగా, కె.శ్రీనివాసరావు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తారని తెలిపారు.

ఉమ్మడి ప్రకాశం అండర్-12 బాలుర జట్టు ఎంపిక



రావినూతలలో జరుగుతున్న బాలుర జట్టు ఎంపిక పోటీలు

మేదరమెట్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయిలో అండర్-12 బాలుర జట్ల మధ్య జరిగే క్రికెట్ పోటీలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టును మంగళవారం ఎంపిక చేశారు. రావినూతలలోని రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ స్టేడియంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా అండర్-12 బాలుర జట్టు ఎంపికకు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన ఆటగాళ్లను విజయవాడలోని మౌలాపేటలో జనవరి 9 నుంచి జరిగే రాష్ట్రస్థాయి అండర్-12 బాలుర క్రికెట్ పోటీలలో ఇక్కడ ఎంపిక అయిన ఆటగాళ్లు పాల్గొంటారని ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కారుసాల నాగేశ్వరరావు తెలిపారు.

ఎంపికైన జట్టు ఇదే..

బి.లోకేష్, కెప్టెన్, ఎం.గగన్, వైస్ కెప్టెన్, ఎం.వర్షిత్, ఎన్. కమాల్ సంజీవ్, కె.సూరజ్, పి.ప్రణీత్, బి.అఖిలేష్, అబ్దుల్ అజీమ్, కె.మనుశ్రీ, బి.రాజా, ఎస్కే ఉస్మాన్, ఎస్కే మొహిద్, ఎస్కే మౌసీ, వి.మనీస్, టి. సుశాంత్ తేజ్, కె.తారకరామా, స్టాండ్ బైగా యు. వెంకటవర్షిత, యు.రోహన్ శివసాయి, వి.విక్కీ, కె.జశ్వంత్ ఎంపిక అయ్యారు. ఈ పోటీలకు సెలక్టర్లుగా పి.చంద్రశేఖర్, శ్రీనివాసరావు, అంపైర్లుగా బాబూరావు, రవి వ్యవహరించారు.



అద్దంకి లో నామ్ రోడ్డును కమ్మేసిన మంచు

అద్దంకిని కమ్మేసిన మంచు

అద్దంకి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : అద్దంకిని మంచు కమ్మేసింది. గత పది రోజులుగా మంచు ఉన్నప్పటికీ సోమ, మంగళవారాల్లో మంచు ఎక్కువగా ఉంది. అర్ధరాత్రి సమయం నుంచే ప్రారంభమైన మంచు ఉదయం సమయానికి ఎక్కువ గా ఉంది. మంచు ఎక్కువగా ఉండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ప్రధానంగా నామ్ రోడ్డులో ప్రయాణించే వాహనాలకు ముందు వెళ్లే వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కనిపించని పరిస్థితి ఏర్పడింది. ఇక సింగిల్ రోడ్డులలో వాహనచోదకులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడింది.

ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి

మంత్రి గొట్టిపాటి

అద్దంకి, డిసెంబరు (ఆంధ్రజ్యోతి) : నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రాష్ట్ర ప్రజలకు మంత్రి రవికుమార్ నూతన సం వత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆనందంగా సుఖ సంతోషాలతో, సిరసంపదలతో వర్ధిల్లాలని అన్నారు. కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో కొత్త అవకాశాలను అన్వేషించి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. నవ్యాంధ్రప్రదేశ్‌తో పాటు ప్రజలు అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో అధికార పగ్గాలు చేపట్టిన కూట మి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తుందన్నారు. 2025 నూతన సంవత్సర వేడుకలను ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మంత్రి గొట్టిపాటి కోరారు.

2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

అద్దంకి పట్టణ తెలుగు యువత ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఉదయం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చిలకలూరిపేటలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అద్దంకి పట్టణ టీడీపీ నేతలు కాకాని అశోక్, వడ్డవల్లి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల పక్షాన గళమెత్తిన దాశరధి కవితలు

అద్దంకిటౌన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : దాశరధి మహాకవి రచనలు అసమాన సౌందర్యంతో ప్రకాశిస్తాయని, ఆ కవితలన్నీ ప్రజల ప్రక్షాన గళమెత్తుతాయని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం స్థానిక కమఠేశ్వరస్వామి ఆలయంలో సృజన సాహిత్య సమావేశం అన్నమనేని వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. తొలుత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నివాళులర్పించారు. అనంతరం ప్రముఖ అభ్యుదయ కవులు దాశరధి, ఆవంత్స సోమసుందర్ శత జయంతిని పురస్కరించుకొని సమావేశంలో పలువురు వక్తలు ప్రసంగించారు. కార్యక్రమంలో షేక్ మహమ్మద్ రఫీ, నిమ్మరాజు నాగేశ్వరరావు, కె. అనిలకుమార సూరి, పాలపర్తి జ్యోతిష్మతి పాల్గొన్నారు.

నిబంధనల మేరకే మద్యం విక్రయించాలి

పర్చూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ నిబంధనల మేరకే మద్యం విక్రయాలను నిర్వహించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని బాపట్ల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జి.దేవదత్తు సూచించారు. మంగళవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో మద్యం దుకాణ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్చూరు స్టేషన్ పరిధిలో మొత్తం 149 కేసులు నమోదు చేసి 151 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వర్లు, సీఐ ఎం.భుజంగరావు పాల్గొన్నారు.








రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు...
నూతన సంవత్సర శుభాకాంక్షలు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
Wish you a Happy New Year
పొగుల సుబ్బారావు
మాజీ ఎంపీపీ, వైదన, బల్లికురవ మండలం
గొట్టిపాటి లక్ష్మయ్య
మండల టీడీపీ మాజీ అధ్యక్షులు, బల్లికురవ
ధూళిపాళ్ల రామగోవిందు
టీడీపీ సీనియర్ నాయకులు, కొండాయపాలెం
పువ్వకాయల సుబ్బరామయ్య
టీడీపీ నాయకులు, గుంటుపల్లి
ధూళిపాళ్ల బుల్లిరామయ్య
సర్పంచ్, నక్కబొక్కలపాడు
ఇప్పల అంజిరెడ్డి
మాజీ సొసైటీ అధ్యక్షులు, కూకట్లపల్లి
గొట్టిపాటి మారుతిబాబు
టీడీపీ నాయకులు, గుడేవారిపాలెం, పీసీపల్లి మండలం
మక్కెన స్వాములు
టీడీపీ నాయకులు, గొర్రెపాడు
తిరుమలశెట్టి సుబ్బారావు
మాజీ ఉప సర్పంచ్, వైదన
దద్దాల అంజయ్య
టీడీపీ నాయకులు, అంబడిపూడి
అమరనేని లక్ష్మీ రమేష్‌బాబు
సర్పంచ్, కె.రాజుపాలెం
చెరుకూరి అంజయ్య
మాజీ సర్పంచ్, గంగపాలెం
ముండ్రు చినదానయ్య
సర్పంచ్, గొర్రెపాడు
కల్లూరి రమేష్
నీటి సంఘం అధ్యక్షులు, గొర్రెపాడు
మిరియాల నారాయణ
టీడీపీ నాయకులు, గొర్రెపాడు
ముత్తినేని సుబ్బారావు
రేషన్ డీలర్, నక్కబొక్కలపాడు


రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు...
నూతన సంవత్సర శుభాకాంక్షలు
2025
Happy New Year
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
Wish you a Happy New Year
అమరనేని అంజనాదేవి కాశీవిశ్వనాధం
మాజీ సర్పంచ్, ఉప్పుమాగులూరు, బల్లికురవ (మం)
కోట స్వప్న శ్రీనివాసరావు
మాజీ సర్పంచ్, కొప్పెరపాలెం, బల్లికురవ(మం)
ధూళిపాళ్ల నాగమల్లేశ్వరి వెంకట్రామయ్య
సాయి కృష్ణ గ్రానైట్స్, నక్కబొక్కలపాడు
బల్లికురవ మండలం
మైలా కుసుమకుమారి
సర్పంచ్, అంబడిపూడి
కొండేటి ఇజ్రాయేల్
మండల పార్టీ అధ్యక్షులు, సూరేపల్లి
చింతల అమరనాధ్
టీడీపీ నాయకులు, వల్లాపల్లి
మామిళ్లపల్లి ప్రవీణ్‌కుమార్
మాజీ సర్పంచ్, వెలమావారిపాలెం
దేవినేని నరేంద్ర
టీడీపీ నాయకులు, ఉప్పుమాగులూరు
పెంట్యాల ఆంజనేయులు
టీడీపీ నాయకులు, కొత్తూరు
కక్కెర సుబ్బారావు
నీటి సంఘం అధ్యక్షులు, డి.సి. వైస్ చైర్మన్, ఉప్పుమాగులూరు
చావల నాగేశ్వరరావు
నీటి సంఘం అధ్యక్షులు, సోమవరప్పాడు
గుంజి సుబ్బారావు
టీడీపీ నాయకులు, కొణిదెన
జూపల్లి రాఘవరావు
సర్పంచ్, మల్లాయపాలెం
పిస్నీటి నాగరాజు
టీడీపీ నాయకులు, ఉప్పుమాగులూరు
తన్నీరు ఏడుకొండలు
మాజీ జడ్పీటీసీ సభ్యులు, కొణిదెన


2025
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
స్వర్గీయ గొట్టిపాటి
హనుమంతరావు గారు
మాజీ మంత్రివర్యులు
ప్రపంచం మెచ్చిన పరిపాలనాదక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి,
మానవతావాది, జనసేనాని, డిప్యూటి సియం
శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గారికి,
ఆపదలో ఉన్న కార్యకర్తలకు ఆపద్బాంవుడు, భవిష్యత్ ముఖ్యమంత్రి
శ్రీ నారా లోకేష్ బాబు గారికి,
అన్న NTR గారాల పట్టి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు
శ్రీమతి పురంధరేశ్వరి గారికి...
ఆరంభంలో మార్టూరు... ఆపై అద్దంకి నియోజకవర్గ ప్రజల జేజేలతో
ఓటమి ఎరుగని నేతగా ముందుకు సాగుతూ, నేడు మంత్రిగా
రాష్ట్ర ప్రజల మద్దతుతో పాటు గౌ॥ శ్రీ చంద్రబాబునాయుడు గారి
ప్రత్యేక మన్ననలు పొందిన రాజనీతిజ్ఞుడు, రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
నూతన సంవత్సర
మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
రాష్ట్ర విద్యుత్ శాఖమాత్యులు
మీ...
కామేపల్లి లక్ష్మీప్రసాద్
కామేపల్లి గ్రానైట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్సు
జొన్నతాళి, మార్టూరు మండలం





పాలనను.. పట్టాలెక్కిస్తున్నాం



గత ఐదేళ్లలో అంతటా దోపిడీ.. విధ్వంసం

ఎన్డీఏ పాలనలో రైతులకు అన్నీ మంచిరోజులే

పేదల జీవితాల్లో వెలుగులతోనే నిజమైన సంక్షేమం

యలమందలలో సాదాసీదాగా చంద్రబాబు పర్యటన

పిడుగురాళ్ల వైద్య కళాశాలను వచ్చే ఏడాది ప్రారంభిస్తాం

నరసరావుపేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ల వైసీపీ పాలనంతా అరాచకం.. విధ్వంసం.. అక్రమాలే. ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయం. ముఖ్యమంత్రి వస్తున్నారంటే చెట్లు కొట్టేసి, పరదాలు కట్టి, జనాన్ని బలవంతంగా తరలించారు. జీవితంలో ఎప్పుడూ చూడని విధ్వంసం ఐదేళ్లలో చూశాను. అన్ని వ్యవస్థలను దోపిడీ చేసి ధ్వంసం చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను దారి మళ్లించేశారు. ఇలా రాష్ట్రంలో గాడి తప్పిపోయిన పాలనను పునరుద్ధరిస్తున్నాను. ఆరు నెలలుగా పాలనను పట్టాలెక్కిస్తున్నాను.. అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. జనవరి నెల పింఛన్‌ను ఒకరోజు ముందుగా మంగళవారం ముఖ్యమంత్రి స్వయంగా పంపిణీ చేసేందుకు పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలోని యలమందల గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని రామాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక.. పేదల సేవలో..కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలతో రాష్ట్రం నష్టపోయిన విధానం గురించి వివరించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలు ఇళ్ల నుంచి స్వేచ్ఛగా బయటకు వచ్చే పరిస్థితులు కూడా లేవన్నారు. గత సీఎం జగన్‌లా కాకుండా తాను సాదాసీదాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు చూసుకోవడమే తన బాధ్యతన్నారు. పేదరికం లేని సమాజం స్థాపించాలని, కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకుని వృద్ధిలోకి తీసుకురావాలన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తున్నామన్నారు. అధికారంలోకి రాగానే చెత్తపై పన్నును రద్దు చేశామని, చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తివేశామన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో తీసుకెళ్లే బాధ్యత తీసుకున్నట్లు చెప్పారు. గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుం టున్నామన్నారు. ఎన్డీఏ పాలనలో రైతులకు అన్నీ మంచిరోజులేనని చెప్పారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంట ల్లోనే వారి ఖాతాల్లో డబ్బు వేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు ఎలాంటి కష్టాల రాకుండా చూసుకుంటామని తెలిపారు.

గోదావరితో తెలుగుతల్లికి జలహారతి

కూటమి ప్రభుత్వం నీటి భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు చెప్పారు. గోదావరి జలాలతో తెలుగుతల్లికి జలహారతి పడతామన్నారు. నదుల అనుసంధానంతో నీటి కొరత తీర్చి, కరువు లేకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వరదలతో గోదా వరి నుంచి 3 వేల టీఎంసీల నీరు సము ద్రంలోకి వృథాగా పోతోందని, 300 టీఎంసీలని ఒడిసి పట్టి పల్నాడు జిల్లా మీదగా బనకచర్లకు తరలిస్తే రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుందన్నారు. ఈ దిశగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.

త్రికోటేశ్వరస్వామికి పూజలు

యలమందల గ్రామంలో పర్యటన అనంతరం చంద్రబాబు రోడ్డుమార్గంలో కోటప్పకొండకు వెళ్లారు. కొండపై శ్రీత్రికోటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి ప్రసాదం, వస్త్రాన్ని అర్చకులు చంద్రబాబుకు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. కోటప్పకొండలో అభివృద్ధిపై అధికారులు, దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అరవిందబాబుతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చర్చించారు. నిలిచిపోయిన రోప్ నిర్మాణాన్ని గుర్తు చేసి, పాతకోటేశ్వరస్వామి దేవాలయానికి సోపాన మార్గం నిర్మించాలని కోరారు. కోటయ్య తిరునాళ్లకు నిధులు కేటాయించాలని కోరగా చంద్రబాబు సానుకూ లంగా స్పందించారు. అంతకముందు అర్చకులు, ఈవో చంద్రశేఖరరావు ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఆలయ ట్రస్టీ రామకృష్ణ కొండలరావుతో పాటు డాక్టర్ కోడెల శివరాం తదితరులు పాల్గొన్నారు.



యలమందలలో జరిగిన ప్రజావేదిక సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, చిత్రంలో మంత్రి గొట్టిపాటి రవి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు తదితరులు

సామాన్యుడిలా.. సీఎం

పరదాలు కట్టలేదు.. నిర్బంధాలు లేవు

యలమందల గ్రామానికి మంగళవారం సీఎం చంద్రబాబు వచ్చారు. అయినా.. గ్రామంలో అసాధారణ భద్రత లేదు. పోలీసులు హడావుడి చేయలేదు. అధికారులు, నేతల హడావుడి లేదు. బారికేడ్లు లేవు. పరదాలు కట్టలేదు. ముందస్తు అరెస్టులు లేవు, గృహ నిర్బంధాలు లేవు. ఎక్కడా చెట్లను నరకలేదు. సామాన్యుడిలా ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామంలో పర్యటించారు. లబ్ధిదారుల ఇళ్లకు నడుచుకుంటూ వెళ్లారు. లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించారు. వారి మంచి చెడు తెలుసుకున్నారు. వారి భవిష్యత్‌కు భరోసా ఇచ్చారు. పింఛన్ నగదును స్వయంగా అందజేసి వారి గుండెల్లో ఆనందాన్ని నింపారు. మొత్తంమీద గ్రామ వీధుల్లో పర్యటిస్తూ కనిపించినవారిని పలకరిస్తూ అచ్చం ఆ గ్రామపెద్దలా ఊర్లో ముఖ్యమంత్రి పర్యటించారు. మహిళలు అబ్బురపడ్డారు. యువతీయువకులు చంద్రబాబుతో ఫొటోలు తీసుకున్నారు. కొందరు సెల్ఫీలు తీసుకుని మురిసిపోయారు. గ్రామంలోని రామాలయానికి వెళ్లి పూజలు చేశారు. ముఖ్యమంత్రి తమ వీధిలోకి వచ్చి తమను స్వయంగా పలకించడంతో గ్రామస్థులు ఆనందంలో మునిగిపోయారు.

గ్రామస్తులకు అభివాదం చేస్తున్న చంద్రబాబు





చంద్రబాబుతో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే అరవిందబాబు

సరికొత్త.. కాంతులు

అంతటా నూతన సందడి

2024కు వీడ్కోలు.. 2025కు స్వాగతం

పోలీసుల తనిఖీలు.. ఎక్కడికక్కడ డ్రంకెన్‌డ్రైవ్

అర్ధరాత్రి చర్చలు, ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు



గుంటూరు బ్రాడీపేట సాయిబాబా గుడిలో భక్తులు



గుంటూరు: పునీత ఆగ్నేసమ్మ దేవాలయంలో క్యాండిల్స్ వెలిగిస్తున్న భక్తులు

బాపట్ల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పల్లె.. పట్టణం అన్న తేడా లేకుండా అంతటా నూతన సంవత్సర సందడి నెలకుంది. మంగళవారం అర్ధరాత్రి 2024 సంవత్సరానికి వీడ్కోలు చెప్తూ.. 2025 సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. యువకులు నయా జోష్‌తో సందడి చేశారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి బాణసంచా కాల్చారు. యువకులు ద్విచక్ర వాహనాలపై సంచరిస్తూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ కేరింతలు కొట్టారు. విద్యా సంస్థల్లో నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ముఖ్య ఆలయాలు, చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయాలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా ప్రార్థనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. చర్చిల్లో క్యాండిల్స్ వెలిగించి భక్తిశ్రద్ధలతో ఏసును కీర్తించారు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. వ్యాపార, విద్యా సంస్థలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. కొనుగోలుదారులతో స్వీట్స్ దుకాణాలు, బేకరీలు కిటకిటలాడాయి.

కడగండ్లు దాటుకుని..

ఊహించని ఉపద్రవాలు వాటి తాలూకా నష్టాలు, కడగండ్లను అధిగమించి నేడు కాంతులీనే కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టిందేకు ప్రజలు సిద్ధమయ్యారు. చేదు జ్ఞాపకాలను వదిలించుకుని, తీపి గుర్తులతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్నారు. గడిచిన ఐదేళ్లలో పాలకుల నిర్లక్ష్యంతో ఎక్కడ చూసినా గుంతల మయంగా మారిన రోడ్లు.. ప్రమాదాలు ప్రజలు వేధించాయి. కూటమి ప్రభుత్వం రాకతో రహదారుల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఇసుక దోపిడీతో నిర్మాణ కార్మికుల ఉపాధి కోల్పోగా, కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక పాలసీతో వారికి చేతి నిండా పని దొరికింది. రాజధాని అమరావతిని పాడుబెట్టిన గత ప్రభుత్వం అక్కడ లక్షలాది మంది ఉపాధిని దెబ్బతీయగా, కూటమి ప్రభుత్వం రాకతో రాజధాని ప్రాణం పోసుకుంది. తిరిగి అక్కడ లక్షల మందికి ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయి. వంట గ్యాసు భారం మోయలేని జనసామాన్యంపై ఉచిత గ్యాస్ సిలిండర్ ఊరట నిచ్చింది. వచ్చే ఏడాది మరో రెండు సిలిండర్లు రానుండడంతో వారు ఆనందంగా ఉన్నారు. పింఛన్లను ఒక్కసారిగా భారీ మొత్తంలో పెంచడమే కాకుండా, టంచనుగా ఇస్తుండడంతో పింఛనుదారుల ఆనందానికి అవధులు లేవు. సమాజంలో అన్ని వర్గాలు గతం తాలూకా ఇబ్బందులు, కష్టాల నుంచి బయట పడి సంతోషంగా ఉన్నారు. దీంతో చిన్నా పెద్ద అన్న తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారు.

భారీగా మోహరించిన పోలీసులు

నూతన సంవత్సరం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ఎక్కడికక్కడ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల ఎస్పీలు సతీష్‌కుమార్, శ్రీనివాసరావు, తుషార్‌డూడీల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నుంచే పోలీసులు భారీగా ఎక్కడికక్కడ మోహరించారు. గుంటూరు, బాటప్ల, నరసరావుపేటతో పాటు ప్రధాన పట్టణాలు, మండల కేంద్రాల్లోని ప్రధాన కూడళ్లలో పికెట్లు ఏర్పాటు చేశారు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ కేరింతలతో ద్విచక్ర వాహనాలపై యువత చేస్తున్న విన్యాసాలకు చెక్ పెట్టారు. మందుబాబులు వాహనాలపై రెచ్చిపోకుండా ఎక్కడికక్కడ డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించి కట్టడి చేశారు. పెద్ద సంఖ్యలో పోలీసులు రోడ్లపై మోహరించడంతో యువకుల అతివేగానికి బ్రేక్ పడింది. మరోవైపు లాడ్జీలు, హోటల్స్, అతిథి గృహాలపై కూడా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.

చీర్స్‌తో వేడుకలు

నూతన సంవత్సరానికి చీర్స్‌తో స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం నుంచి పెద్దఎత్తున మద్యం అమ్మకాలు జరిగాయి. మందు పార్టీలతో న్యూ ఇయర్ వేడుకలను యువత పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. గత ఏడాది ఉమ్మడి గుంటూరు జిల్లాలో రూ.249.69 కోట్ల మద్యం అమ్మకాలు జరగ్గా ఈ ఏడాది అంతకంటే ఎక్కువగానే జరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.













మాట్లాడుతున్న పీడీ రవికుమార్

ఎల్లుండి నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

● జిల్లాలో 24 కళాశాలల్లో 4,145 మందికి లబ్ధి

ఒంగోలు విద్య, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కూటమి ప్రభుత్వం శుభవార్తచెప్పింది. ఇప్పటి వరకు పాఠశాల విద్యార్థులకు మాత్రమే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ జూనియర్‌కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో అత్యధికశాతం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలు, అల్పాదాయ వర్గాలకు చెందిన కుటుంబాల పిల్లలే అత్యధికం. ఈ వర్గాల పిల్లలు కళాశాలలకు రెగ్యూలర్‌గా హాజరయ్యేందుకు వీరికి పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 4145మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. రాష్ట్రంలో 475 ప్రభుత్వ జూనియర్‌కళాశాలల్లో ఈ పథకం ప్రారంభం అవుతుండగా జిల్లాలో 24 కళాశాలల విద్యార్థులు మేలు జరగనుంది. ఇంటర్ మొదటి సంవత్సరం 2145 మంది, ద్వితీయ సంవత్సరం 2000 వేల మంది చదువుతున్నారు. జిల్లాలో ఇప్పటికే మద్దిపాడు, చీమకుర్తి, టంగుటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో దాతల సహకారనంతో ఇప్పటికే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. తాజాగా ప్రభుత్వ నిర్ణయంతో జిల్లాలోని అందరూ విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం అందించనున్నారు.

ఎయిడెడ్‌కు నో

ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం నో చెప్పింది. ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న ప్రభుత్వం కళాశాలల విద్యార్థులకు ఖమాత్రం మొండి చేయ్యి చూపించింది. ఫలితంగా ఒంగోలులోని ఎబిఎం జూనియర్ కళాశాల, గిద్దలూరులోని ఎఎస్‌పి జూనియరన్ కళాశాలల్లో చదువుతున్న 300 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందకుండా పోయింది.

ఏర్పాట్లు పూర్తి

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాలల్లో మధ్యాహ్నభోజన పథకం అమలుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు అందించే కుకింగ్ ఏజెన్సీలల ద్వారానే కళాశాలల విద్యార్థులకు భోజనం అందిస్తారన్నారు. జనవరి 1నుంచి ప్రారంభించాలని విద్యాశాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసినా 3వతేదీ నుంచి అమలు చేయాలని ఇంటర్ విద్యా డైరెక్టర్ ఆదేశించారని తెలిపారు. మార్చి 1 నుంచి ఇంటర్‌పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఫిబ్రవరి 28 వరకు మాత్రమే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడంజరుగుతుందని తెలిపారు.

‘సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి’

గిద్దలూరుటౌన్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): అనంతపురం బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది బి.వి.శేషాద్రి పట్ల దురుసుగా ప్రవర్తించిన అనంతపురం త్రీటౌన్ సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గిద్దలూరు బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఆ మేరకు కోర్టు విధులను బహిష్కరించి మంగళవారం నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డ్వాక్రా మహిళలకు కొరమేను పెంపకం యూనిట్లు

వెలుగు పీడీ రవికుమార్

ఒంగోలు నగరం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): కొరమేను చేపల పెంపకం ద్వారా పొదుపు సంఘాల మహిళలు నికరమైన లాభాలను గడించి ఆర్థిక పరిపుష్టిని సాధించవచ్చని వెలుగు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ తేళ్ల రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఒంగోలులోని వెలుగు శిక్షణ కేంద్రంలో కొరమేను చేపల పెంపకంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొరమేను చేపల పెంపకం యూనిట్లను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసేందుకు మహిళలు ముందుకు రావాలన్నారు. ఇందుకు తగిన సహకారం అందించేందుకు రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ, ఉదయ్ ఆక్వా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని చెప్పారు. ఏడాదిలో మూడు సార్లు పంటను తీయవచ్చన్నారు. ఈ యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకుల నుంచి పీఎంఎఫ్ఎంఈ ద్వారా రుణాలు ఇప్పించనున్నామని పీడీ తెలిపారు. సీడ్, ఫీడ్, యూనిట్ నిర్వహణ, మార్కెటింగ్ వంటి సహకారం ఉదయ్ ఆక్వా సంస్థ అందిస్తుందని వెల్లడించారు. సమావేశంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి.డేవిడ్, ఉదయ్ ఆక్వా మేనేజింగ్ డైరెక్టర్ ఉదయ్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నిరసన

టంగుటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను మాలలు అడ్డుకొని మాదిగల అభివృద్ధికి విఘాతం కలిగిస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకుడు బక్కా తిరుమల రావు మాదిగ అన్నారు. రిజర్వేషన్ల వర్గీకరణను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక సచివాలయం-2 వద్ద నిరసన చేపట్టారు. తిరుమలరావు మాట్లాడారు.



















